ప్రజాశక్తి

గురువారం 11 ఏప్రిల్ 2024 | 8 పేజీలు





ఎన్‌టిఆర్ | కృష్ణా

15 నుండి సముద్రంలో వేట నిషేధం

ప్రజాశక్తి - కృష్ణా ప్రతినిధి : ఈనెల 15వ తేదీ నుంచి సముద్రంలో మత్స్య సంపద వేట నిషేధిస్తూ బుధవారం మత్స్య శాఖ కమిషనర్ ఎ.సూర్యకుమారి ఉత్తర్వులు జారీ చేశారు. సముద్ర జలాల్లో యాంత్రిక పడవలు, మెకనైజ్డ్ మోటారు బోట్ల ద్వారా నిర్వహించే అన్నిరకాల మత్స్య సంపద వేటను జూన్ 14వ తేదీ వరకూ రెండు నెలల పాటు రాష్ట్ర ప్రభుత్వం నిషేదించినట్లు తెలిపారు. వివిధ రకాలైన చేపలు, రొయ్యజాతులు వాటి సంతానోత్పత్తి కాలంలో తల్లి చేప, రొయ్యలను సంరక్షించుకోవడం, వాటి సంతతి పెరుగుదలను ప్రోత్సహించడం వలన సముద్ర జలచరాలను, మత్స్య సంపద సుస్థిరతను సాధించవచ్చని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. నిషేధ ఉత్తర్వులను ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. నిషేధం అమలుకు మత్స్య, కోస్ట్ గార్డ్, కోస్టల్ సెక్యూరిటీ పోలీసులు, నేవీ, రెవెన్యూ అధికారులు గస్తీ నిర్వహిస్తారని తెలిపారు.

బందరులో రాజకీయ ఘర్షణలు

- వైసిపి వర్సెస్ టిడిపి, జనసేన
- ఉల్లంకిపాలెంలో దాడులు
- పోలీస్ స్టేషన్‌పై దాడిలో ముగ్గురు వైసిపి నేతలపై కేసు

ప్రజాశక్తి-కృష్ణాప్రతినిధి

సార్వత్రిక ఎన్నికల సమయంలో మచిలీపట్నంలో రాజకీయ ఘర్షణలు అధికమయ్యాయి. వైసిపి - టిడిపి, జనసేన మధ్య మాటల యుద్ధం జరుగుతుంటే.. ఆయా పార్టీల కార్యకర్తలు పరస్పరం దాడులకు పాల్పడుతున్నారు. ఈ దాడులు సామన్య ప్రజలను భయాందోళనకు గురిచేస్తున్నాయి. ఈ దాడుల నేపథ్యంలో పోలీసులు తీసుకుంటున్న చర్యలు వివాదాస్పదంగా మారుతున్నాయి. పోతేపల్లి పంచాయతీలోని ఉల్లిపాలెంలో వైసిపి, టిడిపి అభిమానుల మధ్య తరుచూ ఘర్షణలు చోటు చేసుకుంటున్నాయి. ఎన్నికల కోడ్‌కు ముందే గ్రామంలో ఫ్లెక్సీల వివాదం రాజుకుంది. వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి పేర్ని కిట్టుకు జన్మదిన శుభాకాంక్షలు చెబుతూ ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను స్థానికంగా ఉన్న కొందరు గుర్తు తెలియని వ్యక్తులు చించేశారు. ఆ తర్వాత గ్రామానికి చెందిన టిడిపి అభిమాని ఈడే యశ్వంత్‌పై దాడి జరిగిందని పోలీసులకు ఫిర్యాదు అందింది. ఇటీవల ఈ గ్రామంలో జరిగిన ఓ సంబరంలో పరస్పరం దాడులకు పాల్పడ్డారు. ఈ ఘటనపై పోలీసులకు టిడిపి కార్యకర్తలు ఫిర్యాదు చేశారు. వైసిపి కార్యకర్తను స్టేషన్‌కు తీసుకువచ్చి పోలీసులు విచారించే క్రమంలో ఎస్ఐ చాణక్య దురుసుగా ప్రవర్తించారని ఆరోపిస్తూ బందరు ఎంఎల్ఎ పేర్ని వెంకట్రామయ్య (నాని) మంగళవారం తాలూకా స్టేషన్ వద్ద బైఠాయించారు. పోలీస్ స్టేషన్‌లోని ఫర్నిచర్, సిసి కెమేరాలు, జీపు సైరన్‌ను ఉద్దేశపూర్వకంగా ధ్వంసం చేశారని చిలకలపూడి పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ ఘటనపై కీలక నేత పేర్ని నానిని తప్పించి ఇతరులపై నామమాత్రపు సెక్షన్లతో కేసు నమోదు చేశారని టిడిపి ఆరోపిస్తోంది.

వివాదాస్పదంగా చిలకలపూడి పోలీసుల తీరు

చిలకలపూడి స్టేషన్ పోలీసుల తీరు పలు సందర్భాల్లో వివాదంగా మారుతోంది. గత జడ్‌పి చివరి సమావేశాల రోజునే నూతనంగా నిర్మించిన కన్వెన్షన్ హాలు శిలాఫలకాలు, ఆర్చి తదితరాలను కొందరు పట్టపగలే ధ్వంసం చేశారు. దీనిపై కేసు నమోదు చేసిన పోలీసులు ఆ తర్వాత విచారణను నీరుగార్చారు. ఎటువంటి చర్యలు తీసుకోలేదు. పోలీసుల తీరు చర్చనీయాంశమైంది. ఈ ఘటనతోపాటు పలు దాడుల ఘటనల్లోనూ పోలీసులు మెతకవైఖరి అనుసరించడంతో ఎన్నికల కోడ్ సమయంలోనూ పోలీస్‌స్టేషన్‌పై దాడి జరిగిందనే ఆరోపణలు వినవస్తున్నాయి. మరోవైపు ప్రశాతంగా ఉండే బందరు పట్టణంలో ఇటీవలకాలంలో పరస్పరదాడులు పెరిగిపోయాయి. పోలీస్ స్టేషన్‌పైకే దాడులకు దిగే పరిస్థితి వచ్చింది. ఈ ఘటనలు బందరు వాసులను తీవ్రంగా కలవరపరుస్తున్నాయి. ఎన్నికల్లో మరిన్ని ఘటనలు చోటు చేసుకుంటాయని ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. ఈ నేపథ్యంలో బందరులో శాంతిభద్రతలు పరిరక్షణకు, ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు పోలీసు ఉన్నతాధికారులు దృష్టి సారించాలని పలువురు కోరుతున్నారు.

12న 'ప్రజాస్వామ్యం - కార్పొరేట్లు - ఎన్నికల బాండ్లు'పై సదస్సు

ప్రజాశక్తి - విజయవాడ : మార్క్సిస్ట్ సిద్ధాంతకర్త, స్వాతంత్ర్య సమరయోధులు మాకినేని బసవపున్నయ్య 32వ వర్ధంతి సందర్భంగా ఈనెల 12వ తేదీ సాయంత్రం 5.30 గంటలకు నగరంలోని బాలోత్సవ భవన్ రెండో అంతస్తులో సదస్సు జరుగుతుంది. "ప్రజాస్వామ్యం - కార్పొరేట్లు - ఎన్నికల బాండ్లు" అంశంపై జరిగే ఈ సదస్సులో ప్రజాశక్తి పూర్వ సంపాదకులు ఎం.వి.ఎస్.శర్మ ఉపన్యసిస్తారు. ఎంబివికె ట్రస్ట్ చైర్మన్ పి.మధు అధ్యక్షతన జరిగే ఈ సదస్సులో ప్రజలు పెద్దసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని మాకినేని బసవపున్నయ్య విజ్ఞాన కేంద్రం ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేసింది.

వైసిపిలో చేరిన పోతిన

కండువా కప్పి ఆహ్వానించిన సిఎం

ప్రజాశక్తి - వన్‌టౌన్ : జనసేన రాష్ట్ర అధికార ప్రతినిధి, ఆ పార్టీ నగర అధ్యక్షులు, పశ్చిమ నియోజకవర్గ ఇన్చార్జి పోతిన వెంకట మహేష్ వైసిపిలో చేరారు. 'మేమంతా సిద్ధం' బస్సు యాత్ర సాగుతున్న అద్దంకి నియోజకవర్గం ఏల్చూరు గ్రామంలో రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహనరెడ్డిని బుధవారం పోతిన మహేష్ కలిశారు. సిఎం జగన్ ఆయనకు వైసిపి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భం గా పోతిన మాట్లాడుతూ టిటిడి మాజీ చైర్మన్ వై.వి.సుబ్బారెడ్డికి, పార్టీ రీజినల్ కోఆర్డినేటర్, ఎంపి అయోధ్య రామిరెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



పోతినకు కండువా కప్పి వైసిపిలోకి ఆహ్వానిస్తున్న సిఎం జగన్మోహనరెడ్డి

ఉద్యమ నేత ఘనీ మాస్టర్ మృతి

- యుటిఎఫ్, సిపిఎం నేతల నివాళి
- సిపిఎం ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శి డి.వి.కృష్ణ సంతాపం

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : రిటైర్డ్ ఉద్యోగుల సంఘం కార్యదర్శి, యుటిఎఫ్ మాజీ నాయకులు, సిపిఎం సీనియర్ నాయకులు షేక్ ఘనీ మాస్టర్ (76) బుధవారం తెల్లవారుజామున గుండెపోటుతో హైదరాబాదులో తుదిశ్వాస విడిచారు. ఆయనకు కుమారుడు సలీం, ముగ్గురు కుమార్తెలు హసీనా, నసీమా, రహీమ ఉన్నారు. ఆయన భార్య అజ్మతున్నీసా బేగం కోవిడ్ సమయంలో మరణించారు. ఘనీ మాస్టర్ రెండు దశాబ్దాలపాటు రిటైర్డ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షునిగానూ, కార్యదర్శిగానూ బాధ్యతలు నిర్వర్తించారు. యుటిఎఫ్ ఉమ్మడి కృష్ణాజిల్లా కార్యదర్శిగా, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా, మండల అధ్యక్ష కార్యదర్శులుగా కూడా పనిచేశారు. జగ్గయ్యపేట, వత్సవాయి మండలాల్లో యుటిఎఫ్ విస్తరణకు కృషి చేశారు. ఉపాధ్యాయుల సమస్యలపై (మిగతా 2లో)



ఘనీ మాస్టార్ భౌతికకాయంపై పార్టీ పతాకాన్ని కప్పుతున్న సిపిఎం నేతలు, అంతర్‌చిత్రంలో ఘనీ మాస్టర్ (పాతచిత్రం)

నత్తనడకన విమానాశ్రయ పనులు

నూతన టెర్మినల్ నిర్మాణంలో జాప్యం

ప్రజాశక్తి - గన్నవరం : విజయవాడ (గన్నవరం) అంతర్జాతీయ విమానాశ్రయంలో నూతన టెర్మినల్ నిర్మాణ పనులు నత్తనడకన సాగుతున్నాయి. ఈఏడాది మార్చినాటికి పూర్తి చేస్తామని అనేకసార్లు అధికారులు, కాంట్రాక్టర్లు ప్రకటించారు. కానీ ఇంతవరకు 63 శాతం పనులు కూడా పూర్తి కాలేదు. మిగిలిన పనులు ఇంకో రెండేళ్లకు కూడా పూర్తవుతాయో లేదో తెలియని పరిస్థితి నెలకొంది. ప్రస్తుతం కొత్త టెర్నినల్ నుండి జాతీయ రహదారి వరకు నూతన సిమెంట్ రోడ్డు పనులను చేస్తున్నారు. విమానాశ్రయం విస్తరణ ప్రాజెక్ట్‌లో పూర్తయిన భాగాల్లో ఆప్రాన్, నాలుగు-లేన్ల అప్రోచ్ రోడ్, రన్‌వే విస్తరణ పనులు ఉన్నాయి. ఈ పనులు 3,360 మీటర్ల మేర జరిగాయి. ఈపనులు పెద్ద విమానాలను హ్యాండిల్ చేయగలవు. 2022 ఆగస్టు నాటికి కొత్త టెర్మినల్‌ను పూర్తి చేయాలని భావించినా కోవిడ్ కారణంగా జాప్యం జరిగింది. మొత్తం పనులు 2025 నాటికి పూర్తవుతాయని అంచనా వేస్తున్నారు.

ఎంతో ఘన చరిత్ర కలిగిన ఈ విమానాశ్రయం అభివృద్ధి విషయంలో కేంద్ర ప్రభుత్వం మేనమేషాలు లెక్కిస్తోందని విమర్శ ఉంది. బిజెపి ప్రభుత్వం ఈ విమానాశ్రయానికి అంతర్జాతీయ హోదా ఇచ్చినా ఆ స్థాయిలో పనులు పూర్తిచేసి జాతికి అంకితం చేయడంలో విఫలమైంది. గన్నవరం విమానాశ్రయం రెండో ప్రపంచ యుద్ధంలో ఆర్మీ బేస్‌గా పనిచేసింది. ఆ తర్వాత దీనిని పౌర విమానాశ్రయంగా మార్పుచేశారు. 2003 సెప్టెంబరులో ఎయిర్ డెక్కన్ హైదరాబాద్ - విజయవాడ మధ్య రోజువారీ సర్వీసును ప్రవేశపెట్టింది. 2011 వరకు ఈ విమానాశ్రయానికి కింగ్‌ఫిషర్ ఎయిర్‌లైన్స్ ద్వారా రోజుకు నాలుగు విమానాలు మాత్రమే నడిచేవి. 2011లో ఫ్లాగ్ క్యారియర్ ఎయిర్ ఇండియా, ప్రైవేట్ ఎయిర్‌లైన్స్ స్పైస్‌జెట్, జెట్ (మిగతా 2లో)



టెర్మినల్ భవన నిర్మాణ పనులు

నత్తనడకన విమానాశ్రయ పనులు

(మొదటి పేజీ తరువాయి)

ఎయిర్‌వేస్ విమానాశ్రయానికి నేరుగా విమానాలను ప్రవేశపెట్టాయి. 2013 అక్టోబర్లో ఎయిర్ కోస్టా ప్రాంతీయ విమానయాన సంస్థ కార్యకలాపాలను ప్రారంభించింది. విజయవాడ కేంద్రంగా పనిచేసిన ఈ సంస్థ ఆ తర్వాత తన సేవలను నిలిపివేసింది. ప్రయాణీకుల రద్దీ పెరుగుతున్న దృశ్య 2015 అక్టోబర్‌లో కొత్త తాత్కాలిక టెర్మినల్ భవనానికి శంకుస్థాపన చేశారు. ఏడాదికి రెండు మిలియన్ల మంది ప్రయాణీకుల రద్దీని తట్టుకునే విధంగా 2017 జనవరి 12న నూతన టెర్మినల్‌కు ప్రణాళిక రూపొందించారు. పెద్ద ఇంటిగ్రేటెడ్ టెర్మినల్ నిర్మాణం జరిగే వరకు వచ్చే నాలుగైదేళ్లలో ప్రయాణీకుల అవసరాల కోసం దేశీయ కార్యకలాపాలను తాత్కాలిక టెర్మినల్‌కు మార్చిన తర్వాత, పాత విమానాశ్రయ టెర్మినల్ భవనాన్ని మూసివేశారు. నూతన టెర్మినల్‌ను అంతర్జాతీయ సేవల నిర్వహణకు సిద్ధం చేస్తున్నారు. నూతన టెర్మినల్ పనులు పూర్తయితే అంతర్జాతీయ స్థాయిలో మరిన్ని సర్వీసులు రావడానికి అవకాశం ఉంటుంది.

ఉద్యమ నేత ఘనీ మాస్టర్ మృతి

(మొదటి పేజీ తరువాయి)

అలుపెరుగని పోరాటం చేశారు.

యుటిఎఫ్ జెండా కప్పి నేతల నివాళి

యుటిఎఫ్ నాయకులు కష్ణయ్య, హనుమంతరావు, నరసింహారావు, పులి శ్రీనివాసరావు, ఎల్‌వి.సత్యనారాయణ తదితరులు ఘనీ మృతదేహంపై సంఘం జెండాను కప్పి నివాళులర్పించారు. ఆయన కుటుంబానికి యుటిఎఫ్ ఎల్లవేళలా అండగా ఉంటుందని తెలిపారు.

సిపిఎం నేతల నివాళి

ఘనీ మాస్టర్ మతదేహన్ని సిపిఎం మండల, పట్టణ కార్యదర్శి సోమోజు నాగమణి, సీనియర్ నాయకులు చిరుమామిళ్ల హనుమంతరావు, కాకనబోయిన లింగారావు, కోటా కష్ణ, ప్రముఖ న్యాయవాది కాసరగడ్డ నాగేశ్వరరావు సందర్శించారు. ఆయన భౌతికకాయంపై పార్టీ జెండాను కప్పి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు షేక్ గౌస్‌మియా, జె.వెంకట్రావు, దంతాల వెంకటేశ్వర్లు, రాంప్రసాద్, రావెళ్ల శేషు, దాసరి నాగేశ్వరారావు, రిటైర్డ్ ఉద్యోగులు ధరణికోట వెంకటరమణ, రాఘవాచారి, వినోద్ బాబు, పూర్ణచంద్రరావు, సత్యనారాయణ, ప్రసాద్, ముత్యాలరావు, ఉబేద్ బాషా, ఫకీర్ అహ్మద్, ప్రకాష్ రావు, వెంకటేశ్వరరావు, వెంకట రామయ్య తదితరులు ఆయన మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు.

అందరి అభిమానం చూరగొన్నారు : డి.వి.కృష్ణ

ఘనీ మాస్టారు నిజాయితీకి మారుపేరుగా నిలిచి అందరి అభిమానాన్ని చూరగొన్నారని సిపిఎం ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శి డి.వి.కృష్ణ కొనియాడారు. యుటిఎఫ్‌లో, పార్టీలో అంకితభావంతో పనిచేశారన్నారు. తాను ఇబ్బందుల్లో ఉండికూడా కష్టాల్లో ఉన్న వారికి తన చేతనైన సాయం అందించారన్నారు. పార్టీకి కూడా అనేక సార్లు తోడ్పాటునందించారని తెలిపారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో ఉన్న ఆయనను తాము పరామర్శించామని గుర్తుచేసుకున్నారు. ఆ సందర్భంలోనూ పార్టీ గురించే మాట్లాడారని, ఘనీ మాస్టారు లేని లోటు పూడ్చలేనిదని పేర్కొన్నారు. ఆయన మృతికి డి.వి.కృష్ణ తీవ్ర సంతాపం తెలిపారు. కుటుంబ సభ్యులకు సానుభూతి వ్యక్తం చేశారు.

IN THE COURT OF THE HON'BLE III ADDL. JUNIOR CIVIL JUDGE AT :: VIJAYAWADA
O.S.No. 359 OF 2019

BETWEEN:
Kuruganiti Venkata Sulochana Rani Rep. by its GPA holder **Kota Sankara Rao** ....Petitioner/Plaintiff
AND
M.V.Sambasiva Rao and others ....Respondent/Defendant

To:
2. Vennam Kavita, W/o. V.Ramesh, aged about 50 years, R/o. D.No. 59A-21-2, High School Road, Patamata, Vijayawada, Krishna District.
3. Vennam Rishita D/o. V.Ramesh, aged about 28 years, R/o. D.No. 59A-21-2, High School Road, Patamata, Vijayawada, Krishna District. ..Proposed Defendants

NOTICE

Please take notice, that the above case is filed by the plaintiff against the defendant No. 1 and You (proposed defendants No. 2 and 3) for permanent injunction restraining you from interfering with peaceful possession of his property admeasuring 450 sq. yds. in RS. No. 54, plot No. 45, Situated at Ajithsingh nagar, Vijayawada. The said case stands posted to **12-04-2024** for your appearance either by you personally or through your counsel on the above said date before the Hon'ble III Addl. Juniour Civil Judge, at Vijayawada, otherwise the case will be decided as per law. Hence the Notice.

(By Order of the Court)
C.B.Adarsh Kumar,
Advocates
Flat No. 301, Bapuji Mansion,
#1-646, GNT Road,
Mangalagiri - 522503

లింక్ దస్తావేజు పోయింది

ఏలూరు జిల్లా, పెదపాడు మండలం, వట్లూరు కాపురస్తులు తమ్మినీడి లక్ష్మీప్రసాద్ సన్నాఫ్ కృష్ణ అను నాకు తిరువూరు మండలం, అక్కపాలెం రెవిన్యూ గ్రామములో ఆర్.యస్.నెం. 157/1ఎ దాఖలా య.3.48 సెంట్లు భూమి వున్నది. సదరు భూమికి విక్రయ ద.నెం. 5776/2018 రుగా రిజిస్ట్రర్ దస్తావేజు ఉంది. సదరు దస్తావేజునకు లింకు డాకె మెంట్ అయిన ద.నెం. 1368 /1978 రు గా రిజిస్ట్రేకాబడిన విక్రయ దస్తావేజు రీత్యా చిప్పగిరి విజయలక్ష్మి గారికి సంక్రమించి యున్నది. సద రు చిప్పగిరి విజయలక్ష్మి గారు వ్రాయించుకున్న ఒరిజి నల్ దస్తావేజును నాకు ఇచ్చియున్నారు. సదరు లింక్ దస్తావేజును ఫోటో స్టాట్ తీయించు నిమిత్తం ది.25-03-2 024వ తేదీన నేను తిరువూరు పట్టణానికి వెళ్ళు చుండగా మార్గమధ్యలో సదరు లింకు దస్తావేజు ఎచ్చ టనోపోయినది. నేను చుట్టు ప్రక్కల విచారించిన నూ సదరు దస్తావేజు ఆచూకీ తెలియరాలేదు. సదరు దస్తా వేజు ఎవరికైనా దొరికిన ఎడల ఈకింది ఫోన్ నెంబర్ కు తెలియజేయగలరు.

తమ్మినీడి లక్ష్మీప్రసాద్
సెల్. 9666517207

మహారాజశ్రీ నందిగామ 16వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో
GWOP No. 14/2024

Between:-
మల్లికేశ్వరపు భవాని ...పిటిషనర్
మరియు
నిల్ ...రెస్పాండెంట్

ఈ యొక్క GWOP No. 14/2024 పిటిషనర్ ఈ దిగువ దాఖలా ఆస్తిని తన కుమారుడు మైనరు అయిన మల్లికేశ్వరపు తరుణ్ @ తరుణ్ తేజ యొక్క చదువుల నిమిత్తం ఖర్చు చేయుటకు పైన తెలిపిన కోర్టులో మైనరు తరపున అమ్ముటకు పిటీషన్ దాఖలు చేసియున్నారు. శ్రీ కోర్టు వారు ఈ యొక్క దిగువ దాఖలా ఆస్తిని పిటిషనర్, మైనర్ తరపున అమ్ముటకు ఏమయినా అభ్యంతరములు ఎవరికయినా ఉన్నచో ది. 29-4-2024వ తేదీన ఉదయం గం.10-30 ని.లకు కోర్టు ముందు వారు కాని, వారి న్యాయవాది ద్వారా కాని హాజరై ఏమైనా ఆక్షేపణలు ఉంటే తెలియజేయ గలరు. లేని యెడల కోర్టు వారు నిర్వివాద ఆస్తిగా భావించి పిటిషనర్‌కు అనుకూలంగా తీర్మానించెదరు.

షెడ్యూల్డ్ ఆస్తి:- యన్.టి.ఆర్ జిల్లా, కంచికచర్ల మండలం గొట్టుముక్కల గ్రామ రెవెన్యూ పరిధిలో సర్వే నెం. 54-1బి (old no. 54) లో య.0.44 సెంట్ల భూమి, కంచికచర్ల సబ్ రిజిష్టార్ పరిదిలో భూమి కి హద్దులు: తూర్పు: ఆర్ అండ్ బి రోడ్డు
దక్షిణం:తాటుకూరి కోటేశ్వరరావు గారి భూమి
పడమర:బలుసుపాటి పరమేశ్వరి
ఉత్తరం:బలుసుపాటి అంకమ్మ
వాయిదా తేదీ :29.4.2024

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులతో)
కొణకంచి శ్రీనివాసరావు, న్యాయవాది,
నందిగామ, సెల్ నెం. 9640645087.

Order 20 Rule 18 CPC and order 26 Rule 13 CPC NOTICE
In the court of the Prl. Civil Judge (Junior Division) Gudivada
IA 992/2019 in OS 23/2017

Between :
Sanagavarapu Venkateswara Rao and others .... Petitioners/ Plaintiffs
And
Sanagavarapu Subba Rao & Others .... Respondents / Defendants

R8 : Sanagavarapu Seetha Mahalakshmi W/o Subba Rao, D.No. 43-106/1-76A, Indira Nayak Nagar, Nethaji Road, Singh Nagar, Vijayawada, Vijayawada Mandal, Vijayawada JCJC, Krishna District.
R10 : Sanagavarapu Satish S/o Maruthi Srinivasa Rao, D.No. 43-106/1-76A, Indira Nayak Nagar, Nethaji Road, Singh Nagar, Vijayawada, Vijayawada Mandal, Vijayawada JCJC, Krishna District.

యీ నెంబర్ దావాలో IA No. 992/2019 లో 8 & 10 రెస్పాండెంట్లుకు Order 20 Rule 18 CPC and order 26 Rule 13 CPC నోటీసు నిమిత్తం ది. 23-4-2024వ తేదీకి వాయిదా వున్నది. కనుక 8 & 10 రెస్పాండెంట్సు వాయిదారోజు ఉదయం 10-30 గం.లకు స్వయంగా గానీ, ప్లీడరుగారి ద్వారా గానీ పై కోర్టువారి యెదుట హాజరై ఆక్షేపణలు తెలుపుకొన వలెను. లేనియెడల మీ పరోక్షముగా తీర్మానించబడునని ఇందుమూలంగా తెలియజేయటమైనది.

వాయిదాతేది: 23-4-2024

జి.రాంబాబు,
అడ్వకేట్ ఫర్ పిటీషనర్,
గుడివాడ **సెల్ : 9440883907.**
ది.8-4-2024

మహారాజశ్రీ తొమ్మిదవ అదనపు జిల్లాజడ్జి వారి కోర్టులో, మచిలీపట్నం.
M.V.O.P. No. 39/2022

Between:
షేక్ జబీబుల్లా మరియు ముగ్గురు .... పిటీషనర్లు
ఎదిరి
పి.నందకిశోర్ మరి ఇద్దరు .... ప్రతివాదులు

1) పెద్దింటి నందకిశోర్, డ్రైవర్ ఆఫ్ కార్ AP16CP5809, S/o. కుమార్‌బాబు, ఎంప్లాయి, R/o. D.No.4-206, OPP. చైతన్య కాలేజి, రైతుపేట, నందిగామ, ఎన్‌టిఆర్ జిల్లా.
2) పెద్దింటి భాగ్యలక్ష్మి ఓనర్ ఆఫ్ కార్ AP16CP5809, W/o. కుమార్‌బాబు, R/o. D.No.4-206, OPP. చైతన్య కాలేజి, రైతుపేట, నందిగామ, ఎన్‌టిఆర్ జిల్లా.

పై నెంబరు పిటీషన్‌లో 1వ, 2వ ప్రతివాదులయిన మీకు నోటీసు నిమిత్తం 24-4-2024 తేదీ నాటికి వాయిదా అయివున్నది. కావున ఆ తేదీ ఉదయం 10-30 గం.లకు మీరు ఇరువురు స్వయంగా గానీ, న్యాయవాది ద్వారా గానీ పై కోర్టువారి ఎదుట హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొన వలెను. లేనియెడల మీ పరోక్షమున విచారించి తీర్మానించబడునని ఇందుమూలంగా తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదాతేది : 24-4-2024

A.V.R.Raju, M.A., LL.M.,
పిటీషనర్ల తరఫున న్యాయవాది
శ్రీ లక్ష్మి వెంకటేశ్వర నిలయం
రాబర్టుసన్‌పేట, మచిలీపట్నం.
సెల్ : 9440109433.

పాస్‌పోర్టు పోయినది

ఎన్‌టిఆర్‌జిల్లా, ఇబ్రహీంపట్నం, కొటికలపూడి గ్రామంలో నివాసం వుండే R.K.Phaneendra Kumar S/o R.Ramkumar అను నేను వృత్తిరీత్యా ఇల్లు మారుతున్న సమయంలో నా ఇండియన్ పాస్‌పోర్టు మిస్ అయినది. నా Pass Port No. **K2594653**. ఈ పాస్‌పోర్టు ఎవరికైనా దొరికిన యెడల ఇబ్రహీంపట్నం పోలీస్‌స్టేషన్‌లో అందజేయగలరు.

మహారాజశ్రీ తాడిపత్రి జూనియర్ సివిల్ జడ్జి గారి కోరులో
O.S.No. 385/2022

Between:
చప్పిడి రామేశ్వరి ...వాది
V/S
గరికపాటి హరినాథ్ చౌదరి ...ప్రతివాది

To
గరికపాటి హరినాథ్ చౌదరి S/o వెంకటసుబ్బరాయుడు, వయస్సు 47 సంవత్సరాలు కాంట్రాక్టర్ మరియు వ్యాపారము R/o కుందుగారి కుంట గ్రామము, పుట్లూరు (M), ప్రస్తుత నివాసము Plot No.B-405, అపార్ట్‌మెంటు, తాడిగడప, పెనుమాలూరు (టౌన్) కృష్ణ జిల్లా.

ప్రతివాదికి దావా సమన్లు

పై దావాలో వాది తన ప్రామిసరీ నోట్లు బాకీ మొత్తమును రాబట్టుకొను నిమ్తితము దావా దాఖాలు చేసియున్నరు. కావున ప్రతివాది అయిన నీ హాజరు నిమిత్తము కోర్టు వారు 01/05/2024 న వాయిదా వేసియున్నారు. పై తేదిన ఉదయం 10:30 గంటలకు పై కొర్టు నందు నీవు స్వయంగా గాని, వకీలు ద్వారా గానీ హాజరు కావలెను. లేని యెడల మీ పరోక్షమున దావా తీర్మానించుదురన తెలుపడమైనది.

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)
చింతా రమేష్ నాథ్ రెడ్డి,
కళ్లమడి శంకర రెడ్డి,
దాసరి శివరామకృష్ణ
వాదితరుపు న్యాయవాదులు, తాడిపత్రి.

శ్రీ తిరుపతమ్మ అమ్మవారి దేవస్థానం

పెనుగంచిప్రోలు, యన్.టి.ఆర్.జిల్లా.
Computer No.16763/2024 Dt.10.04.2024,

షార్ట్ టెండర్ కం- బహిరంగ వేలము ప్రకటన

శ్రీ తిరుపతమ్మ అమ్మవారి దేవస్థానం, పెనుగంచిప్రోలు హక్కు భుక్తములోని వివిధ సర్వే నెంబర్లలలో గల భూములకు కౌలు నిమిత్తం(2వ పర్యాయము) మరియు షాపులు 2024-2025 సంవత్సరం అనగా ఒక సంవత్సర కాలపరిమితికి ది.18.04.2024న ఉ.గం.11.00లకు దేవాలయ బేడా మండపము నందు బహిరంగ వేలము నిర్వహించబడును.

వ. నెం	సర్వే నెం	గ్రామము	విస్తీర్ణము య. సెంట్లు	మెరక/ పల్లం	ధరావత్తు సొమ్ము
1	2/1,2/3A	సుబ్బాయి గూడెం	5.20	మెరక	25,000/-
2	2/1,2/3A	సుబ్బాయి గూడెం	3.00	మెరక	15,000/-
3	2/1,2/3A	సుబ్బాయి గూడెం	3.00	మెరక	15,000/-
4	2/1,2/3A	సుబ్బాయి గూడెం	6.33	మెరక	30,000/-
5	50,51	పెనుగంచిప్రోలు,	6.00	మెరక	30,000/-
6	50,51	పెనుగంచిప్రోలు,	6.00	మెరక	30,000/-
7	50,51	పెనుగంచిప్రోలు,	6.00	మెరక	30,000/-
8	దేవస్థానం ప్రాంగణం, క్యాంటిన్ ప్రక్కన గల షాపుల సముదాయము 19 షాపులు సుమారు (14×10 సైజు) షాపు ఒక్కంటి టెండర్ కం - బహిరంగ వేలము. (5వ పర్యాయము) (పాట ముగిసిన వెంటనే హెచ్చుపాట మొత్తం సొమ్ము ముందస్తుగా బ్యాంకు ద్వారా) చెల్లించవలెను.			అప్పగించిన తేది నుండి ది.31.03.2025 వరకు	20,000/- (షాపు ఒక్కంటికి)
9	శ్రీ తిరుపతమ్మ అమ్మవారి దేవస్థానము ప్రాంగణము నందు క్లోక్ రూమ్, భక్తుల పాదరక్షలు మరియు చిన్న తీర్థము భద్రపరచుకొను లైసెన్సు హక్కునకు.			- డు -	రూ.25,000/-

షరతులు:

1. పైన తెల్పిన బహిరంగ వేలం పాటలు G.O.M.S.No.425& G.O.M.S.No.426 నందలి నిభందనల ప్రకారం మరియు దేవాదాయ ధర్మాదాయ చట్టం అనుసరించి 30/87లోని అందు నిభందనలను అనుసరించి శ్రీయుత కమీషనర్, దేవాదాయ, ధర్మదాయశాఖ, గొల్లపూడి, విజయవాడ వారి అమోదపు ఉత్తర్వులకు లోబడి నిర్వహించబడును.
2. బహిరంగ వేలములో పాల్గొను వారు తమకు తమకు సంబంధించిన ఆధార్ కార్డు/ఓటర్ గుర్తింపు కార్డు/చిరునామా దృవీకరణ పత్రము తప్పని సరిగా ఒరిజినల్ మరియు జిరాక్సు కాపిలతో పాటకు హాజరు కావలను.
3. పాటదారులు ధరావత్తు సొమ్మును కార్యనిర్వహణాధికారి, శ్రీ తిరుపతమ్మ అమ్మవారి దేవస్థానం, పెనుగంచిప్రోలు వారు పేరున డి.డి రూపములో మాత్రమే చెల్లించవలెను. నగదు స్వీకరించబడదు. హెచ్చుపాట దారు పాట ముగిసిన వెంటనే హెచ్చుపాట మొత్తం ముందస్తుగా బ్యాంకు ద్వారా చెల్లించవలెను.
4. లీజు హక్కులకు సంబంధించి టెండర్ షెడ్యూల్ జారీ తేది.11.04.2024 నుండి ది.17.04.2024 వరకు, టెండర్ దాఖలు తేది.18.04.2024 ఉదయం గం.11.00 వరకు. బహిరంగ వేలము ముగిసిన తదుపరి హాజరైన టెండర్ దారుల సమక్షంలో టెండర్ బాక్సు తెరువబడును. మిగిలిన వివరములు దేవస్ధాన కార్యాలయ పనివేళలలో సంప్రదించగలరు.

శ్రీ అమ్మవారి సేవలో
కె.రమేష్ నాయుడు
డిప్యూటీ కలెక్టర్ మరియు కార్యనిర్వహణాధికారి
కార్యనిర్వహణాధికారి వారి కార్యాలయము
శ్రీ తిరుపతమ్మ అమ్మవారి దేవస్థానం,
పెనుగంచిప్రోలు, యన్.టి.ఆర్.జిల్లా

మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి, తాడేపల్లిగూడెం వారి కోర్టులో
O.S. 427/2021

Between:
కట్టుంగ సత్యన్నారాయణ **-ప్లెయింటిఫ్**
AND
జాలాది భుజంగరావు **-డిఫెండెంట్**

ప్రకటన

పై దావా గ్రంధములో ప్రతివాది అయిన శ్రీ జాలాది భుజంగరావు, S/o. ఫిలిప్స్, పురుషుడు, వయస్సు 43 సం॥లు, ప్రయివేటు ఉద్యోగి, డో.నెం. 18-11-24/38, కేదారేశ్వరపేట, విజయవాడ సిటీ, ఎన్‌టిఆర్ జిల్లా, ఎ.పి, అను మీకు శ్రీ కోర్టు వారి ద్వారా ఎన్ని పర్యాయములు సమన్లు జారీ చేసిననూ మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టు వారు Substitute Service ద్వారా సమన్లు జారీ చేవయలసినదిగా ఆర్డరు యిచ్చియున్నారు. సదరు పై నెంబరు దావా ది. 29-4-2024వ తేదీన వాయిదా అయివున్నది. కావున మీరు **ది. 29-4-2024వ తేదీన ఉదయం 10.30 గంటలకు** పై కోర్టు వారి ఎదుట హాజరై తమ ఆక్షేపణలను తెలియజేయవలెను. లేనిచో మీ పరోక్షమున ఈ దావా తీర్మానము చేయబడునని యిందుమూలంగా మీకు తెలియజేయడమైనది.

కె.ఎన్.ఎస్.బి.శర్మ
టి.లీలామాధవ్
తాడేపల్లిటగూడెం అడ్వకేట్స్, తాడేపల్లిగూడెం
ది.10-4-2024 సెల్: 9440852182

ప్రకటన
మహారాజశ్రీ తిరువూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఐ.ఎ నెం. 244/2022 ఇన్ ఓ.యస్ నెం. 85/2022

బిట్వీన్:
కూకలకుంట్ల అజయ్ రాకేష్ మరియెకరు ....పిటీషనర్లు/వాదులు
మరియు
కూకలకుంట్ల వెంకటనారాయణ మరియు ఆరుగురు .... రెస్పాండెంట్లు/ప్రతివాదులు

పిటీషనర్లు/ వాదుల తరపు దాఖలు చేయు ప్రకటన

4వ రెస్పాండెంటు/ప్రతివాది అయిన సగ్గుర్తి సత్యవతి, వైఫ్ ఆఫ్ భాస్కరమూర్తి, హిందువు, వయస్సు 62 సం.లు, గృహిణీ, రామన్నపాలెం గ్రామం, తిరువూరు మండలం, కృష్ణాజిల్లా, ప్రస్తుత యన్టిఆర్ జిల్లా, ఈ నెంబరు గల పిటీషన్లో 4వ ప్రతివాది అయిన మీకు శ్రీ కోర్టు వారి ద్వారా ఎన్ని పర్యాయములు పిటీషన్ నోటీసు పంపినను తీసుకోనందున ఈ పేపరు ప్రకటన ద్వారా పిటీషన్ నోటీసు శ్రీ కోర్టు వారు ఆర్డర్ చేసియున్నారు. సదరు ఈ నెంబరు పిటీషన్లో నోటీసును ది. 15-4-2024వ తేదీన వాయిదా అయియున్నది. ఆ రోజు ఉదయం 10-30 గంటలకు మీరు స్వయంగా గానీ, లేక ప్లీడరు గారి ద్వారా గానీ పై కోర్టులో హాజరై మీ ఆక్షేపణను తెలియజేసుకోగలరు. అలా లేనియెడల పిటీషన్ ను మీ పరోక్షమందు తీర్మానించబడునని ఈ పేపరు ప్రకటన ద్వారా మీకు తెలియజేయడమైనది.

వాయిదా ది. 15-4-2024

రేగళ్ళ మోహనరెడ్డి,
అడ్వకేట్
తిరువూరు **తిరువూరు, యన్టిఆర్‌జిల్లా**
ది.10-4-2024 **ఫోన్ : 08673 252282**

ప్రకటన
మహారాజశ్రీ తిరువూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఓ.యస్ నెం. 85/2022

బిట్వీన్:
కూకలకుంట్ల అజయ్ రాకేష్ మరియెకరు...వాదులు
మరియు
కూకలకుంట్ల వెంకటనారాయణ మరియు ఆరుగురు .... ప్రతివాదులు

వాదుల తరపు దాఖలు చేయు ప్రకటన

4వ ప్రతివాది అయిన సగ్గుర్తి సత్యవతి, వైఫ్ ఆఫ్ భాస్కరమూర్తి, హిందువు, వయస్సు 62 సం.లు, గృహిణీ, రామన్నపాలెం గ్రామం, తిరువూరు మండలం, కృష్ణాజిల్లా, ప్రస్తుత యన్టిఆర్ జిల్లా, ఈ నెంబరు గల దావాలో 4వ ప్రతివాది అయిన మీకు శ్రీ కోర్టు వారి ద్వారా ఎన్ని పర్యాయములు దావా సమన్లు పంపినను తీసుకోనందున ఈ పేపరు ప్రకటన ద్వారా దావా సమన్లు శ్రీ కోర్టు వారు ఆర్డర్ చేసియున్నారు. సదరు ఈ నెంబరు దావా సమను ది. 15-4-2024వ తేదీన వాయిదా అయియున్నది. ఆ రోజు ఉదయం 10-30 గంటలకు మీరు స్వయంగా గానీ, లేక ప్లీడరు గారి ద్వారా గానీ పై కోర్టులో హాజరై మీ ఆక్షేపణను తెలియజేసుకోగలరు. అలా లేనియెడల దావా మీ పరోక్షమందు తీర్మానించబడునని ఈ పేపరు ప్రకటన ద్వారా మీకు తెలియజేయడమైనది.

వాయిదా ది. 15-4-2024

రేగళ్ళ మోహనరెడ్డి,
అడ్వకేట్
తిరువూరు **తిరువూరు, యన్టిఆర్‌జిల్లా**
ది.10-4-2024 **ఫోన్ : 08673 252282**

ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా చర్యలు : కలెక్టర్



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ బాలాజీ


ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)

జిల్లాలో ఎన్నికలు ప్రశాంతంగా జరగాలని ఏదైనా ముఖ్యమైన సంఘటనలు జరిగినప్పుడు ఎప్పటికప్పుడు వెంటనే స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ రిటర్నింగ్ అధికారులను డిఎస్పీలను ఆదేశించారు. బుధవారం జిల్లా ఎన్నికల అధికారి నగరంలోని కలెక్టరేట్ స్పందన సమావేశ మందిరంలో ఎన్నికల ఏర్పాట్లపై రిటర్నింగ్ అధికారులు, డిఎస్పీలు, నోడల్ అధికారులతో సమావేశం నిర్వహించి సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ జిల్లాలో ఏదైనా ముఖ్యమైన సంఘటనలు జరిగినప్పుడు మీడియా ద్వారా తెలుస్తోందని ఇకపై రిటర్నింగ్ అధికారులు డిఎస్పీలు అప్రమత్తంగా ఉండి సమన్వయంతో పనిచేయాలని, ప్రతిరోజు ముఖ్యమైన సంఘటనలు వివరాలను ఎప్పటికప్పుడు తన దష్టికి తీసుకుని రావాలన్నారు. వాటిపై భారత ఎన్నికల సంఘం నిబంధన మేరకు తక్షణమే స్పందించి తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ఎటువంటి పరిస్థితిలోనూ నిర్లక్ష్యం పనికి రాదని స్పష్టం చేశారు. ముఖ్యంగా శాంతి పద్ధతులకు ఎట్టి పరిస్థితులను విఘాతం కలగరాదన్నారు. క్లిష్టమైన పోలింగ్ కేంద్రాల వద్ద తప్పనిసరిగా బందోబస్తు, వెబ్ కాస్టింగ్ ఏర్పాట్లు కట్టుదిట్టంగా చేయాలన్నారు. పెనమలూరు పామర్రు ప్రాంతాల్లో స్ట్రాంగ్ రూములను పరిశీలించామని అక్కడ శాసనసభ నియోజకవర్గానికి, పార్లమెంటులోని అసెంబ్లీ సెగ్మెంట్ కు సంబంధించి ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలను ఒకే చోట భద్రపరచడం గమనించామని వాటిని వేరువేరుగా భద్రపరచాలని సూచించారు. ఎలాంటి ఫిర్యాదులు రాకుండా ఎన్నికలు సజావుగా నిర్వహించాల్సిన బాధ్యత ఎన్నికల అధికారులపై ఉందన్నారు. స్ట్రాంగ్ రూములలో సీసీటీవీలు, అగ్నిమాపక యంత్రాలు వెంటనే ఏర్పాటు చేయాలన్నారు. సీసీ కెమెరాలు ప్రవేశ, నిష్క్రమణ మార్గాలు తప్పనిసరిగా కనబడి రికార్డు అయ్యే రీతిలో అమర్చాలన్నారు. ఆ సీసీ కెమెరాల రికార్డింగ్ సామర్థ్యం ఒకసారి గమనించుకోవాలని ముఖ్యంగా రెండు నెలలకు సరిపడే హార్డ్ డిస్కును సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. ఎన్ కో ర్ ఆన్లైన్ ద్వారా దరఖాస్తులు నామినేషన్ల కోసం వస్తాయని వాటిని జాగ్రత్తగా పరిశీలించాలన్నారు. పోస్టల్ బ్యాలెట్, ఈవీఎం లకు సంబంధించి ప్రిసైడింగ్ అధికారులు, సహాయ పోలింగ్ అధికారులకు హాండ్స్ ఆన్ శిక్షణ సజావుగా నిర్వహించాలన్నారు. ఇతర పోలింగ్ అధికారులకు కూడా పోస్టల్ బ్యాలెట్ లపై సరైన అవగాహన కలిగించాలన్నారు. మండల స్థాయిలో వారికి ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించాలన్నారు. ఎన్నికల విధులు నిర్వహించే ప్రతి ఒక్క ఉద్యోగి తన ఓటు హక్కును వినియోగించుకునేందుకు అన్ని విధాల ఏర్పాట్లు తప్పనిసరిగా చేయాలన్నారు .దివ్యాంగులైన ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకునేందుకు పోలింగ్ కేంద్రాల వద్ద అవసరమైనన్ని చక్రాల కుర్చీలు, ఎన్ఎస్ఎస్, ఎన్సిసి స్వచ్ఛంద కార్యకర్తలు సహకారం, ఓటింగ్ లో ప్రాధాన్యత ఇచ్చి ప్రత్యేక క్యూ లైన్ లు వంటి సౌకర్యాలు కల్పించాలన్నారు. ఓటర్ల జాబితాను ఓటర్ల స్లిప్పులను ముద్రించేందుకు ప్రింటర్లను ఎంపిక చేయాలని సూచించారు. ఈ సమావేశంలో సంయుక్త కలెక్టర్ గీతాంజలి శర్మ, డిఆర్ఓ కె.చంద్రశేఖరరావు, పెడన, పెనమలూరు, మచిలీపట్నం, అవనిగడ్డ, గుడివాడ, పామర్రు రిటర్నింగ్ అధికారులు పి.వెంకటరమణ, డి రాజు, ఎం వాణి, బాలసుబ్రమణ్యం, పి.పద్మావతి, శ్రీదేవి పాల్గొన్నారు.



ఘనంగా ఉగాది వేడుకలు

ప్రజాశక్తి-గుడివాడ : స్థానిక విశ్వకర్మ బ్రాహ్మణ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో మంగళవారం రాత్రి క్రోధి నామ సంవత్సర ఉగాది వేడుకలు బంటుమిల్లి రోడ్డులోని శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి వారి దేవస్థానంలో ఘనంగా నిర్వహించారు. సాంప్రదాయ బద్ధంగా పురోహితులు వసంతారాయ శర్మచే పంచాంగ శ్రవణం, కవి సమ్మేళనం, వసుధ రచించిన కవిత్వ రచన, గ్రంథం పరిచయం, కవుల సత్కారాములు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షుడు వసుధ బసవేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి శివరాంప్రసాద్, మాజీ ఎంఇఓ భవిరి శంకర్‌నాథ్, కార్యవర్గ సభ్యులు, కవి పండితులు పాల్గొన్నారు.



జనసేనలో చేరిక

ప్రజాశక్తి-కోడూరు: మాచవరం గ్రామ సర్పంచ్ అప్పికట్ల లక్ష్మి, కోడూరు మాజీ పిఎసిఎస్ అధ్యక్షులు పూతబోయిన కరుణ కుమార్, ఉల్లిపాలెం వైసీపీ నాయకులు సిద్ధినేని వెంకట భారతరావు తమ అనుచరులతో బుధవారం వల్లభనేని బాలశౌరి, మండలి బుద్ధప్రసాద్ సమక్షంలో జనసేన పార్టీలో చేరారు. వీరితో పాటు 20 మంది వైసీపీకి చెందిన వారు జనసేన పార్టీలో చేరారు.

నిత్యావసరాలు పంపిణీ

ప్రజాశక్తి-చల్లపల్లి: రంజాన్ సందర్భంగా ముస్లింలకు ఎస్సార్ వైఎస్పీ ఓల్డ్ స్టూడెంట్స్ అసోసియేషన్ ఫ్రెండ్స్ గౌరవ అధ్యక్షులు ఎస్ ఆర్‌వై ఎస్ ఆర్ పి జూనియర్ కళాశాల విశ్రాంత ప్రిన్సిపాల్ తగిరిశ సాంబశివరావు ఆధ్వర్యంలో బుధవారం సరుకులు పంపిణీ చేశారు.

నుగలాపు సహకారంతో సమస్యలు పరిష్కరించా

ఎంఎల్ఏ కొడాలి నాని

ప్రజాశక్తి-గుడివాడ : గుడివాడ 20వ వార్డు ఆటోనగర్లో ఎన్నికల ప్రచారంలో భాగంగా మాజీ మంత్రి, ఎమ్మెల్యే కొడాలి నాని మున్సిపల్ మాజీ చైర్మన్ నూగలాపు వెంకటేశ్వరరావును బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నానికి నుగులాపు తన సంపూర్ణ మద్దతు తెలియజేశారు. నాడు వైయస్సార్ మాదిరిగానే నేడు సీఎం జగన్మోహన్ రెడ్డి పేదల సంక్షేమానికి ఎంతో మంచి చేస్తున్నారని నుగలాపు వెంకటేశ్వరరావు కొనియాడారు. ప్రధానంగా విద్యావ్యవస్థలో సమూల మార్పులు తీసుకువచ్చి పేదలకు నాణ్యమైన విద్యను అందుబాటులో తీసుకొస్తు సీఎం జగన్ తీసుకున్న చర్యలు ఎనలేనివన్నారు. ప్రజలందరికీ మంచి జరగాలంటే ఎమ్మెల్యేగా కొడాలి నానిని సీఎంగా జగన్మోహన్ రెడ్డిని తిరిగి గెలిపించుకోవాలని నుగలాపు వెంకటేశ్వరరావు పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే కొడాలి నాని మాట్లాడుతూ వ్యక్తిగతంగా త్రాగునీరు అందజేయడమే కాక, గుడివాడ ప్రజల సంక్షేమానికి ఆయన ఎంతో కషి చేశారని కొనియాడారు. చైర్మన్ గా గుడివాడ అభివద్ధికి పాటుపడడమే కాక, అనేక పోరాటాలు చేసి ప్రజల అవసరాలను తీర్చడంలో నుగలాపు చేసిన కషి ఎనలేనిదన్నారు. ఆయనను ఆదర్శంగా తీసుకునే తాను వ్యక్తిగతంగా ప్రజలకు త్రాగునీరు అందించేందుకు ట్యాంకర్లు ఏర్పాటు చేశానన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీశ్రీనివాస ఆటో ఇంజనీరింగ్ వర్క్స్ మేనిజింగ్ డైరెక్టర్ నుగలాపు వెంకట సురేష్‌బాబు, వైసిపి పట్టణాధ్యక్షుడు గొర్ల శ్రీను, పాలేటి చంటి, జోగా సూర్యప్రకాశరావు, వైఎస్ఆర్‌సిపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



నుగలాపు వెంకటేశ్వరరావుతో మాట్లాడుతున్న కొడాలి నాని

బంటుమిల్లిలో 'ప్రజా దీవెన'

ప్రజాశక్తి-బంటుమిల్లి: బంటుమిల్లిలోని శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారిని వైసిపి పెడన నియోజకవర్గ అభ్యర్థి ఉప్పాల రాము, బందరు ఎంపి అభ్యర్థి సింహాద్రి చంద్రశేఖర్ బుధవారం దర్శించుకున్నారు. అనంతరం ప్రజా దీవెన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బంటుమిల్లి ఎంపీపీ వెలివిల చిన్నబాబు, జడ్పిటిసి మలిశెట్టి వెంకటరమణ, కన్వీనర్ సుజ్ఞానం మహేష్, మత్స్యకార సంఘ డైరెక్టర్ తిరుమాని శ్రీనివాసరావు, మార్కెట్ యాడ్ వైస్ చైర్మన్ పాలడుగు బాబురావు తదితరులు పాల్గొన్నారు.



హెడ్‌వాటర్ వర్క్స్ పరిశీలన

ప్రజాశక్తి-గుడివాడ: కాలువల ద్వారా నీటిని విడుదల చేస్తున్న సందర్భంగా బుధవారం మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ డి.టి.వి. కష్ణారావు, మున్సిపల్ ఇంజనీర్ బి.విజయదుర్గలు స్థానిక పెద్దఎరుకపాడులోని హెడ్ వాటర్ వర్క్సును పరిశీలించారు. ఈ సందర్భంగా హెడ్ వాటర్ వర్క్సులోని రాపిడ్ వాటర్ ఫిల్లింగ్ పనులను పరిశీలించి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ డిఇ, ఏఇలు, సిబ్బంది పాల్గొన్నారు.



టిడిపిలో చేరిక

ప్రజాశక్తి-గన్నవరం: విజయవాడ రూరల్ మండలం పి. నైనవరం గ్రామానికి చెందిన నత్త విజయ్ సాగర్ ధూళిపాళ్ల దేవేందర్ ఆధ్వర్యంలో టిడిపి అభ్యర్థి యార్లగడ్డ వెంకట్రావు సమక్షంలో వారి కార్యాలయంలో బుధవారం టీడీపీలో చేరారు. అదే గ్రామానికి చెందిన 35 ఎస్సీ కుటుంబాల నాయకులు, కార్యకర్తలు టీడీపీలో చేరగా వారికి వెంకట్రావు టిడిపి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

టిడ్కో కాలనీలో సమస్యలు పరిష్కరించండి

ఆర్‌డిఒకు అభివృద్ధి కమిటీ వినతి

ప్రజాశక్తి-గుడివాడ : టిడ్కో కాలనీలో పలు సమస్యలు పరిష్కరించాలని కోరుతూ టిడ్కో కాలనీ అభివద్ధి కమిటీ ఆధ్వర్యంలో గుడివాడ నియోజక వర్గ ఎలక్షన్ అధికారి, ఆర్డిఓకి బుధవారం వినతి పత్రం అంద చేశారు. ఈ సందర్భంగా ఆర్‌డిఒ పద్మావతి అందుబాటులో లేకపోటంతో ఫోన్‌లో మాట్లాడగా ఏ.ఓ సత్యనారాయణకి అందచేసి వివరించటం జరిగింది. ఈ విషయంపై ఆయన మాట్లాడుతూ సమస్యను జిల్లా కలెక్టర్ దష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కారానికి కషి చేస్తామని హామీ ఇచ్చారు. టిడ్కో ఇళ్ల 650 కోట్ల ఋణమాఫీ చేయాలని, ప్రతి బ్లాక్‌కు బోరు ఏర్పాటు చేసి పైన ట్యాంక్ కనెక్షన్ ఇవ్వాలని, కాలనీలో పాఠశాలను వెంటనే ప్రారంభించాలని, అంగన్వాడీ సెంటర్‌ప్రారంభించాలని, హాస్పిటల్ ప్రారంభించాలని, పార్కులు, కళ్యాణమంటపం నిర్మించాలని, వేలాదిగా మొక్కలు నాటాలని, సచివాలయం వెంటనే ఏర్పాటు చేయాలని, పోలీస్టేషన్ ఏర్పాటు చేయాలని, రేషన్ డీలర్ షాప్ ఏర్పాటు చేయాలని, ఎన్నికల బూత్ కాలనీ లో ఏర్పాటు చేయ్యాలని, కరెంట్ బిల్లు లు కట్టే ఏర్పాటు కాలనీలోని కరెంట్ ఆఫీసులో ఏర్పాటు చేయాలని, 50 మంది మునిసిపల్ సిబ్బందిని అదనంగా ఏర్పాటు చేయాలని ఓవర్ హెడ్ ట్యాంక్ నుండి నీటి సరఫరా వెంటనే పునరుద్ధరించాలని తదితర డిమాండ్‌లను వినతి పత్రంలో పొందుపర్చారు. ఈ కార్యక్రమంలో కాలనీ అభివద్ధి కమిటీ కార్యదర్శి బసవ అరుణ, అధ్యక్షురాలు సంగమ్మ, ఉపద్యక్షురాలు ఎమ్.దుర్గ, కమిటీ సభ్యులు గౌస్ పీరా, దుర్గ, బాబూరావు, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.



ఆర్‌డిఒకు వినతిపత్రం ఇస్తున్న టిడ్కో లబ్ధిదారులు

కొండాలమ్మ సన్నిధిలో దేవదాయ కమిషనర్

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు మండలంలోని వేమవరం గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ కొండలమ్మ అమ్మవారిని దేవాలయ ధర్మదాయ శాఖ కమిషనర్ ఎస్.సత్యనారాయణ బుధవారం అమ్మవారిని దర్శించుకున్నారు. ఆయనక ఆలయ మర్యాదలతో పూర్ణకుంభంతో ఆలయ కార్యనిర్వహణ అధికారి కానూరి సురేష్‌బాబు స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శేష వస్త్రాలు, అమ్మవారి చిత్రపటం ప్రసాదం అందజేశారు. అనంతరం కమిషనర్ దేవస్థానం రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మచిలీపట్నం తనిఖీ అధికారి కె.శ్రీనివాస్ పాల్గొన్నారు.





దుర్గమ్మకు పుష్పార్చన

ప్రజాశక్తి - వన్‌టౌన్ : శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల, ఇంద్రకీలాద్రిపై ఉగాది పండుగ సందర్భంగా వసంత నవరాత్రోత్సవాల్లో భాగంగా రెండో రోజు బుధవారం కనకాంబరాలు, గులాబీలతో అమ్మవారికి పుష్పార్చనలు పూజాధికాలు నిర్వహించారు. ప్రత్యేక పుష్పార్చనల్లో భాగంగా ఈ రోజు (2వ రోజు)న ఆలయ వైదిక సిబ్బందిచే శాస్త్రోక్తంగా ఉదయం 9 గంటల నుండి కనకాంబరాలు, గులాబీలతో అమ్మవారికి పుష్పార్చనలు నిర్వహించారు. అమ్మవారి దర్శనార్థం విచ్చేసిన యాత్రికులు ఈ ప్రత్యేక పుష్పార్చన సేవలో పాల్గొని, విశేషంగా తిలకించారు.

కంకి, కొడవలిపై ఓటు వేసి గెలిపించండి

సిపిఐ పశ్చిమ అభ్యర్థి జి.కోటేశ్వరరావు


ప్రచారంలో పాల్గొన్న కోటేశ్వరరావు

ప్రజాశక్తి - వన్‌టౌన్ : ప్రస్తుత అసెంబ్లీ ఎన్నికల్లో తనను గెలిపిస్తే 42వ డివిజన్ లోని ప్రియ దర్శిని కాలనీ, జోజినగర్‌లో రెవెన్యూ స్థలాల్లో ప్రజలు నివాసం ఉంటున్న ఇళ్లకు రిజిస్ట్రేషన్ చేయించేందుకు కృషి చేస్తానని ఇండియా కూటమి బలపరిచిన సిపిఐ అభ్యర్థి జి.కోటేశ్వరరావు హామీ ఇచ్చారు. ఆయన బుధవారం 42వ డివిజన్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి స్థానిక సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జి.కోటేశ్వరరావు మాట్లాడుతూ తాను కార్పొరేటర్‌గా ఉన్న సమయంలో నగరపాలక సంస్థ పేదలకు ఊర్మిళానగర్, ప్రజాశక్తినగర్, భగత్‌సింగ్‌నగర్ ప్రాంతాల్లో పేదలకు ఇచ్చిన ఇళ్ల స్థలాలకు రిజిస్ట్రేషన్ చేయించానని తెలిపారు. 'ఓట్ ఫర్ వర్కర్' అనే నినాదంతో ప్రజలు నినదించాలని, ప్రజావాణిని చట్టసభల్లో వినిపించే కమ్యూనిస్టులను గెలిపించి అసెంబ్లీకి పంపాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సహాయ కార్యదర్శి నక్కా వీరభద్రరావు, ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు పరుచూరి రాజేంద్ర, కార్యదర్శివర్గ సభ్యులు, కార్యవర్గ సభ్యులు, సమాఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదం

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : తుమ్మలపాలెం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో కారు నుజ్జు నుజ్జు అయిన కారు అదుపు తప్పి పొలాల్లోకి దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో కారులో నవవరుడు, వధువుతో పాటు మొత్తం ఐదుగురు ఉన్నట్లు తెలుస్తోంది. నవ దంపతుల పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. క్షతగాత్రులందరినీ ప్రయివేటుకు ఆస్పత్రికి తరలించినట్లు స్థానికులు చెబుతున్నారు.

90 మందికి జరిమానా

ప్రజాశక్తి - విజయవాడ : నగరంలో వివిధ ప్రదేశాలలో మద్యం సేవించి వాహనాలు నడిపే చోదకులపై పోలీసు అధికారులు బుధవారం స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. స్థానిక 2వ, 4వ, 5వ ట్రాఫిక్ పోలీసు వారు మొత్తం 90 కేసుల్లో మద్యం సేవించి వాహనాలు నడిపే చోదకులను సంబంధిత ఎనిమిదో అడిషనల్ మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ కోర్ట్, ఆరో మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ కోర్టులో ప్రవేశపెట్టారు. న్యాయమూర్తులు విజయ్ కుమార్ రెడ్డి, జి.లెనిన్ బాబు 14 మంది వ్యక్తులకు ఒకొక్కరికి రూ.15 వేలు చొప్పున, మిగిలిన 76 మందికి ఒక్కొక్కరికి రూ.10వేలు చొప్పున జరిమానా విధించారు. ప్రతి రోజు ప్రత్యేక డ్రంక్ అండ్ డ్రైవ్ కార్యక్రమాలు నిర్వహించి పట్టుబడిన వారిపై కేసులు నమోదు చేయనున్నట్లు తెలిపారు. వాహన చోదకులు ట్రాఫిక్ నియమ నిబంధనలు, మోటార్ వాహన చట్టాలను పాటిస్తూ సురక్షితంగా ప్రయాణం చేయాలని నగర పోలీస్ కమీషనర్ కాంతి రాణా టాటా ఈ సందర్భంగా కోరారు.

కార్మికుల వేతనాలను వెంటనే విడుదల చేయాలి

కమిషనర్‌కు సిపిఎం ఫ్లోర్‌లీడర్ సత్యబాబు వినతి



ప్రజాశక్తి - విజయవాడ : నగరపాలక సంస్థ పరిధిలో పని చేస్తున్న పారిశుధ్య ఆప్కాస్ కార్మికుల వేతనాలను వెంటనే చెల్లించాలని సిపిఎం ఫ్లోర్ లీడర్ బోయి సత్యబాబు కోరారు. ఈ మేరకు ఆయన నగర కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్‌కు బుధవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సత్యబాబు మాట్లాడుతూ... విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో పని చేస్తున్న ఆప్కాస్ పారిశుధ్య కార్మికులకు చెల్లించాల్సిన మార్చి నెల వేతనాన్ని వెంటనే ఇవ్వడానికి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. నగరంలోని ఆయా డివిజన్లలో పారిశుధ్య కార్మికులు 3,500, పార్క్ సెక్షన్ ఆప్కాస్ కార్మికులు 200 మంది, ఇంజనీరింగ్ వాటర్ సప్లై విభాగం 300 మంది, వీధి దీపాల విభాగం కార్మికులు, వాటర్ –డ్రైనేజీ వివిధ విభాగాల్లోని ఆప్కాస్ కార్మికులుగా నమోదు చేయబడిన కార్మికులకు, జక్కంపూడి కాలనీ కార్మికులకు మార్చి నెల వేతనాలు ఇంకా రాలేదన్నారు. వీటితో పాటు పారిశుధ్య కార్మికులకు హెల్త్ అలవెన్స్ బకాయిలు కూడా విడుదల కాలేదన్నారు. ఉగాది, రంజాన్, శ్రీరామ నవమి పండుగ రోజులలో కూడా కార్మికుల వేతనాలు చెల్లించనందున, పెరిగిన ధరల కారణంగా కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. దీనిపై స్పందించిన కమిషనర్ వెంటనే కార్మికుల వేతనాలు చెల్లింపునకు తగిన చర్యలు చేపడతామని హామీనిచ్చినట్లు సత్యబాబు తెలిపారు.

చంద్రబాబుపై ఇసికి విష్ణు ఫిర్యాదు



ప్రజాశక్తి - విజయవాడ : ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని కించపరిచేలా టీడీపీ అధినేత చంద్రబాబు చేసిన వ్యాఖ్యలపై చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి (సిఇఒ) ముఖేష్ కుమార్ మీనాను ప్లానింగ్ బోర్డు ఉపాధ్యక్షులు, సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు కోరారు. ఈ మేరకు బుధవారం వెలగపూడి సచివాలయంలో ఆధారాలతో సహా ఫిర్యాదు అందించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. చంద్రబాబు, పవన్ కళ్యాణ్ నిర్వహిస్తున్న ఎన్నికల ప్రచార సభలకు ప్రజలు మొహం చాటేస్తుండటంతో కూటమి అభ్యర్థుల వెన్నులో వణుకు పుడుతోందని మల్లాది విష్ణు అన్నారు. ఓటమిని ముందుగానే గ్రహించి... భయంతో నోటికొచ్చినట్లు మాట్లాడుతున్నారని, పదేపదే ఎన్నికల నియమావళిని ఉల్లంఘిస్తున్నారని మండిపడ్డారు. ఎన్నికల ప్రచారం కోసం టీడీపీ విడుదల చేయబోతున్న 'జరుగు జగన్ – జరుగు జగన్' అనే పాటలోని చరణాలు పూర్తిగా ముఖ్యమంత్రిని కించపరిచేలా ఉన్నాయని.. కనుక పాట విడుదల కాకుండా నిలుపుదల చేయాలని ఈసీని కోరారు. ఇప్పటికే 'సైకో పోవాలి – సైకిల్ రావాలి' అనే పాటపై కూడా ఎలక్షన్ కమిషన్‌కు ఫిర్యాదును అందించినట్లు చెప్పారు. టిడిపి సోషల్ మీడియా చేస్తున్న దుష్ప్రచారం, టిడిపి వాయిస్ మెసేజ్‌లపై ఇసి స్పందించిన తీరు హర్షణీయమన్నారు.

రంజాన్‌కు మసీదులు ముస్తాబు


విద్యుద్దీపాలంకరణతో మసీదు

ప్రజాశక్తి - కంచికచర్ల : రంజాన్‌ను పురస్కరించుకొని మండలంలోని పలు గ్రామాల్లో గల మసీదులను విద్యుత్ దీపాలతో అలంకరించారు. ముస్లిం సోదరులు అత్యంత భక్తి శ్రద్ధలతో 30 రోజులుగా ఉపవాస దీక్షలు చేశారు. బుధవారం రోజు నెలవంక చంద్రుడు కనబడటంతో గురువారం రంజాన్ పర్వదినాన్ని ఘనంగా నిర్వహించుకునేందుకు సిద్ధమయ్యారు. ఈ సందర్భంగా పట్టణంలో జాతీయ రహదారి పక్కన గల పెద్ద మసీదు, స్థానిక రైతుబజార్ ఎదురుగా గల మసీదును అందమైన లైటింగులతో అలంకరించారు. మండల పరిధిలోని పెండ్యాల, గనిఆత్కూరు, మోగులూరు, పరిటాల, చెవిటికల్లు తదితర గ్రామాల్లో రంజాన్ వేడుకులను ముస్లీం సోదరులు ఘనంగా నిర్వహించేందుకు మసీదులను అద్భుతమైన లైటింగులతో సిద్ధం చేశారు. పండుగ సందర్భంగా మూడు రోజులుగా పట్టణంలో మొబైల్ షాపులు, చెప్పుల షాపులు, వస్త్ర దుకాణలు, ఫ్యాన్సీ షాపులు వినియోగదారులతో కిటకిటలాడిపోయాయి.

హుండీ లెక్కింపు

ప్రజాశక్తి - తిరువూరు : తిరువూరు శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో బుధవారం హుండీ కానుకలను లెక్కించారు. ఏడు నెలలకుగానూ హుండీ ఆదాయం రూ.1,16,284 వచ్చినట్లు మేనేజర్ వెంకటేశ్వర రావు తెలిపారు. ఈ లెక్కింపు కార్యక్రమంలో పుట్రెల మారమ్మ దేవస్థాన కార్యనిర్వహణ అధికారి వై.సీతారామయ్య, రామలింగేశ్వర ఆలయ చైర్మన్ తిరుమల శెట్టి వేణు బాబు, ఆలయాల ధర్మకర్తలు ఐవికె.కిషోర్, బొప్పన సాంబశివరావు, ధారా లావణ్య, అర్చకులు భవాని రాధాకష్ణ శాస్త్రి, కె.శ్రీ రామ చంద్ర మూర్తి యాత్రికులు పాల్గొన్నారు.

ఆత్మీయ సమావేశం

ప్రజాశక్తి , భవానిపురం : రానున్న ఎన్నికల్లో విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలో తెలుగుదేశం జనసేన బలపరిచిన బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి వై.సుజనా చౌదరిని, టిడిపి పార్లమెంట్ అభ్యర్థి శివన్న కేసినేని శివనాథ్(చిన్ని)ని మంచి మెజారిటీతో గెలిపిస్తామని బుధవారం సాయంత్రం విద్యాధరపురంలోని ఎన్ కన్వెన్షన్‌లో జరిగిన జనసేన ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న జనసేన నాయకులు చెప్పారు. ఈ సమావేశంలో పాల్గొన్న జనసైనికులు పవన్ కళ్యాణ్ వెంటే తామంతా ఉంటామని ప్రకటించారు. ఈ సమావేశంలో విజయవాడ నగర అధికార ప్రతినిధి షేక్ గయాసుద్దీన్ (ఐజా), జనసేన నగర ప్రధాన కార్యదర్శి లింగం శివప్రసాద్, జనసేన డివిజన్ల అధ్యక్షులు పాల్గొన్నారు.



పోలీసుల ఆధ్వర్యంలో చలివేంద్రాలు

ప్రజాశక్తి -విజయవాడ : ప్రజల దాహార్తిని తీర్చడానికి నగరంలోని ముఖ్య ప్రదేశాలలో బుధవారం పోలీసులు చలివేంద్రాలను ఏర్పాటు చేశారు. డి.సి.పి. టి.హరికృష్ణ, నార్త్ డివిజన్ ఏ.సి.పి. డి.ఎన్.వి.ప్రసాద్, నున్న ఇన్‌స్పెక్టర్ ఎన్.దుర్గా ప్రసాద్ ఆధ్వర్యంలో నున్న పోలీస్ స్టేషన్ పరిధిలోని నూజివీడు రోడ్, భవానీ బార్ సెంటర్,.ఔటర్ రింగ్ రోడ్డు లో ఆవర్ విలేజ్ హెూటల్ సెంటర్ వద్ద చలివేంద్రాలు ఏర్పాటు చేశారు. పోలీసు అధికారులు చలివేంద్రాలను ప్రారంభించి మజ్జిగ పంపిణీ చేశారు.

పలుచోట్ల పోలీసుల కవాతు



జగ్గయ్యపేట : మండలంలోని ముక్త్యాల, కె.అగ్రహారం గ్రామాల్లో బుధవారం రాత్రి అన్ని రాజకీయ పార్టీ నాయకులతో సమావేశం ఏర్పాటు చేశారు. అంతకు ముందు ఆయా గ్రామాల్లో పోలీస్ కవాతు నిర్వహించారు. ఎలక్షన్స్ సందర్భంగా ఎటువంటి గొడవలు జరగకుండా ఉండేందుకు అందరూ కలిసిమెలిసిగా ఉండాలని స్వచ్ఛందంగా ఓటును వినిగించుకునేలా చూడాలని ఎస్ఐ వి.సతీష్ తెలిపారు. **వత్సవాయి :** శాంతి భద్రతలకు విఘాతం కలిగించకుండా ప్రతి ఒక్కరూ క్రమశిక్షణతో మెలగాలని నందిగామ డిఎస్‌పి, డాక్టర్ రవికిరణ్ అన్నారు. మండలంలోని ఇందుగుపల్లి గ్రామంలో ఎన్నికల సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్‌కి సంబంధించిన విధివిధానాల గురించి వివరించారు. చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో నందిగామ డిఎస్‌పి డాక్టర్ రవికిరణ్ జగ్గయ్యపేట సిఐ జానకిరామ్ అలానే వత్సవాయి ఎస్ఐ బి.అభిమన్యు పాల్గొన్నారు. **ఇబ్రహీంపట్నం :** ఎన్నికల నేపథ్యంలో ప్రజలకు భరోసా ఇచ్చేందుకు పోలీసులు బుధవారం కవాతు నిర్వహించారు.డిసిపిలు అదిరాజ్ సింగ్ రానా, కె.శ్రీనివాసరావు, హరికృష్ణ పర్యవేక్షణలో విజయవాడ పశ్చిమ డివిజన్ ఎసిపి పి.మురళీకృష్ణ రెడ్డి ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నం పోలీస్‌స్టేషన్ పరిధిలోని జూపూడి, కిలేశపురం గ్రామంలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. సివిల్, ఏ.ఆర్ పారామిలటరీ బలగాలతో ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసులు మాట్లాడుతూ ప్రజలకు రాజ్యాంగం ద్వారా సంక్రమించిన ఓటు హక్కును వినియోగించుకునేందుకు నిర్భయంగా ఉండాలని, పోలీసులు ప్రజలకు అండగా ఉంటారని సిఐ ఎం సత్యనారాయణ తెలిపారు.**వీరులపాడు** : జుజ్జూరు కేంద్రంలో పరిధిలో పెద్దాపురం గ్రామంలో బుధవారం సాయంత్రం ఎన్నికల అవగాహన కార్యక్రమంలో ఎసిబి రవికిరణ్ పాల్గొన్నారు. గ్రామ సచివాలయంలో ఏర్పాటు చేసిన వివిధ రాజకీయ పార్టీల, గ్రామ ప్రజలతో రానున్న సార్వత్రిక ఎన్నికలు ప్రశాంతత ఎన్నికలు జరిగేలా అధికారులు ప్రజలు రాజకీయ పార్టీలు సహకరించాలని కోరారు.


వత్సవాయిలో అవగాహన



ట్రాఫిక్ వలయంలో గన్నవరం



ప్రజాశక్తి-గన్నవరం: ఆర్టీసి బస్టాప్లో ఆటోలు.. రోడ్డు మధ్యలో బస్సులు.. ఇదీ గన్నవరంపట్టణంలోని బస్టాప్ల పరిస్థితి. గన్నవరం-బుద్ధవరం రోడ్డు ఆరంభంలో జాతీయ రహదారి పక్కనే ఉన్న ఆర్టీసి బస్టాప్ ఉంది. రోజువందలాది మంది ప్రయాణికులు బస్సులు ఎక్కడానికి అక్కడికి వస్తుంటారు. బస్టాప్ ఖాళీగా ఉంటే పాయింట్లో బస్సులు కాసేపు నిలవడానికి వీలుంటుంది. ప్రయాణికు లు ఇబ్బంది పడకుండా ఎక్కుతారు. అయితే కొద్ది రోజులుగా టాటా మ్యాజిక్ ఆటో నిర్వాహ కులు ఆటోలు బస్టాప్ ఎదుటే నిలుపుతున్నారు. ప్రయాణికులు రోడ్డు మధ్యలో నిలబడాల్సి వ స్తుంది. ఆటో ప్రయాణికులతో నిడి వెళితే వేరొక ఆటో తీసుకొచ్చి పెడుతున్నారు. చైన్ లింక్ విధానంలో వీటిని పెట్టి ప్రయాణికులు నిలువడానికి వీల్లేని దుస్థితిని కల్పిస్తున్నట్లు అందరూ చెబుతున్నారు. బస్టాండ్ నుండి విజయవాడ వైపుకువెళ్లే ఆర్టీసి బస్సులు బస్టాప్ వద్ద ఆగాలి. అయితే ఆటోల వల్ల నడిరోడ్డుపై ఆపుతున్నారు. దీంతో రహదారిపై వాహనాలు పెద్ద సంఖ్య లో నిలిచిపోతున్నాయి. ప్రయాణికులు నానా అగచాట్లకు గురవుతున్నారు. ద్విచక్ర వాహన చోదకులు ప్రమాదాల బారిన పడుతున్నారు. ఆటోలు తియ్యమని ఎవరైనా అడిగితే ఆటో వాలాలు దాడికి తెగబడుతున్నారని చెబుతున్నారు. . రోజూ వారికి చెప్పినా వినిపించుకోని పరిస్థితుల్లో ప్రయాణికులు చెప్పడం వదిలేశారు. రోడ్డు మధ్యలో ఆగిన బస్సులు ఎక్కడానికి పరుగులు పెడుతున్నారు. ఎమ్మెల్యే స్టిక్కర్ వేసుకుని ఇష్టానుసారంగా నిబంధనలు అతిక్రమించిబస్టాప్ను ఆక్రమిస్తున్నారని విద్యావంతులు విమర్శి స్తున్నారు. కనీసం ట్రాఫిక్ పోలీసులు కూడా ఇక్కడ విధుల్లో ఉండటం లేదని తెలిపారు. దీని కి తోడు బస్టాప్ పక్కనే హోటల్ పెట్టి ద్విచక్ర వాహనాలు రోడ్డుపైనే నిలిపేయడంతో ట్రాఫిక్ ఆగిపోతుంది. ఈ సమస్య పరిష్కారానికి పోలీసులు ఎలాంటి చర్యలు తీసుకోవడంలేదని స్థా నికులు విమర్శిస్తున్నారు.

పోలీసులున్నా ప్రయోజనం లేదు

గన్నవరంలో ట్రాఫిక్ పోలీసు స్టేషన్ ఉన్నా ట్రాఫిక్ సమస్యలు తగ్గడం లేదని జనాలు చెబుతున్నారు. గాంధీబొమ్మ సెంటర్లో ఉదయం, సాయంత్రం రోడ్డు దాటాలంటే చాలా కష్టంగా మారు తోంది. వద్ధులు, పిల్లలు చాలా సేపు నిలబడి తర్వాత దాటుతున్నారు. లేదంటే స్పీడ్గా వా హనాలు వచ్చి ఢీకొట్టే పరిస్థితి కనిపిస్తుంది. ట్రాఫికోపోలీసులు డ్యూటీలో ఉన్నా వాహనాలు ఆగడం లేదు. ఎందుకంటే వారు పెద్దగా పట్టించుకోవడం లేదనే విమర్శ ఉంది. బుద్ధవరం బస్టాప్ను ఆటోలు ఆక్రమించిన విషయం పోలీసుల దష్టికి వెళ్లినా స్పందించడం లేదని జనాలు చెబుతున్నారు. ప్రయాణికులకు నరకం చూపిస్తున్న వారిని నియంత్రించడానికి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

కాంగ్రెస్ నుండి ఆరుగురు సస్పెన్షన్

ప్రజాశక్తి-హనుమాన్ జంక్షన్

కాంగ్రెస్ పార్టీ టికెట్ దక్కలేదనే అసూయతో ప్రసార మాధ్యమాలు ద్వారా కాంగ్రెస్ పార్టీని, నాయకులను కించపరుస్తూ క్రమ శిక్షణారాహిత్యానికి పాల్పడిన కృష్ణా జిల్లాలోని ఆరుగురిని ఆరు సంవత్సరాల పాటు సస్పెండ్ చేసినట్లు కాంగ్రెస్ కమిటీ జిల్లా ప్రెసిడెంట్ వింతా సంజీవరెడ్డి బుధవారం తెలిపారు. క్రమశిక్షణా రాహిత్యానికి పాల్పడిన వారు ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదన్నారు. సస్పెండైన వారిలో మచిలీపట్నం నియోజకవర్గంకు చెందిన మహమ్మద్ దాదా సాహెబ్, ఉటుకూరు శాంతి రాజు, కోన నాగార్జున, పెడన నియోజకవర్గంకు చెందిన కేదారేశ్వరరావు, గన్నవరం నియోజకవర్గంకు చెందిన షేక్ చాన్ బాష ఉన్నట్లు తెలిపారు.

తండ్రీకొడుకులపై కేసు నమోదు చేయాలి : కొల్లు



మాట్లాడుతున్న కొల్లు రవీంద్ర

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)

మచిలీపట్నం నియోజకవర్గాన్ని గంజాయికి కేరాఫ్ అడ్రస్ గా మార్చి ప్రతిపక్ష పార్టీల కార్యకర్తలు, పోలీసులపై దాడులు చేయిస్తూ స్థానిక శాసన సభ్యులు పేర్ని వెంకట్రామయ్య అతని కుమారుడు పేర్ని కృష్ణమూర్తి నియోజకవర్గంలో మునుపు ఎన్నడూ లేని విష సంస్కృతికి తెరలేపారని మాజీ మంత్రి, టిడిపి పొలిట్బ్యూరో సభ్యులు కొల్లు రవీంద్ర విమర్శించారు. బుధవారం రుద్రవరం గ్రామంలో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అధికారాన్ని అడ్డం పెట్టుకొని నిన్నటి వరకు అమాయకుల ప్రజలను ఇబ్బంది పెట్టిన పేర్ని వెంకట్రామయ్య ఇప్పుడు నేరుగా పోలీసులపైనే దాడులకు పాల్పడుతున్నారన్నారు. వైసిపి హయాంలో పోలీసులకే రక్షణ లేదంటే సామాన్య ప్రజల పరిస్థితి ఏంటని ప్రశ్నించారు. ఓటమి భయంతో ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని విమర్శించారు. వందలాది వైసీపీ శ్రేణులతో తాలుకా పీఎస్ వద్ద అలజడి సృష్టించిన తండ్రీ, కొడుకులపై కేసు నమోదు చేయాలన్నారు. ఈ సమావేశంలో జనసేన నియోజకవర్గ ఇంఛార్జి బండి రామకృష్ణ, మున్సిపల్ మాజీ చైర్మన్ ఎం.వి.బాబా ప్రసాద్, టిడిపి నగర అధ్యక్ష కార్యదర్శులు ఇలియాస్ పాషా ,వెంకన్న, జనసేన నగర అధ్యక్షులు గడ్డం రాజు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి కార్మికులకు కనీస వేతనం రూ.600 ఇవ్వాలి

సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రఘు




ఉపాధి కార్మికులతో మాట్లాడుతున్న రఘు

ప్రజాశక్తి-గన్నవరం: ఉపాధి హామీ కార్మికులకు కనీస వేతనం రోజుకు రూ.600 ఇవ్వాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్.రఘు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం గన్నవరం మండలం బుద్ధవరం పరిధిలో దాసుడుపాకల వద్ద పనులు చేస్తున్న ఉపాధి కార్మికులను ఆయన కలిసి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వేసవి ఎండలు తీవ్రంగా ఉండడంతో మంచినీటి సదుపాయం లేక ఇబ్బందులు పడుతున్నామని, షామియానా కూడా ఏర్పాటు చేయలేదని, రోజు వేతనం రూ.200 రావటం లేదని కార్మికులు చెప్పారు. ఈ సందర్భంగా రఘు మాట్లాడుతూ ఉపాధి కూలీలకు ఏడాదికి 200 రోజులు పనులు చూపించాలని, వేసవిలో వంద రోజులు పని చూపించి రోజుకు కనీసం రూ.500 తగ్గకుండా వేతనం ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నట్లు చెప్పారు. అయితే ప్రస్తుతం రూ.300 మాత్రమే వేతనంగా ఇవ్వాలని నిర్ణయించారని, పనులు సరిగా చేయడం లేదని రూ.200 నుంచి 240 వరకు ఇచ్చి సరిపెడుతున్నారని చెప్పారు. కొన్నేళ్లుగా సిపిఎం చేస్తున్న పోరాట ఫలితంగా వేతనం క్రమంగా పెరుగుతుందని, మళ్లీ ఆందోళన చేయడం ద్వారా వేతనాన్ని రూ. 600 వరకు పెంచుకోవాలని అన్నారు. పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలతో కూలీలు బ్రతకడం కష్టంగా మారుతుందని, కూలీ వేతనం పెరిగితేనే కొనుగోలు శక్తి పెరిగి జీవనం సాఫీగా సాగుతుందన్నారు. కూలీలంతా సంఘటితంగా ఉండి, ఒక కమిటీ ఏర్పాటు చేసుకోవాలన్నారు. కమిటీ ద్వారా సమస్యలపై అధికారులతో మాట్లాడి పరిష్కరించుకోవచ్చు అన్నారు. కొన్ని సమస్యల పరిష్కారానికి పోరాటం చేయక తప్పదన్నారు. రాష్ట్రంలో అధికార వైసిపి, బిజెపి కూటమికి కూలీల సమస్యలు పట్టడం లేదన్నారు. ఎంతసేపు ఆ పార్టీ నేతలు ఒకరినొకరు తిట్టుకోవడానికే సరిపెడుతున్నారని తెలిపారు. కేంద్రంలోని బిజెపితో దోస్తీ కట్టి ప్రజా సమస్యలను గాలికి వదిలేస్తారని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు బడుగు మరియదాసు, నక్కా రామారావు, మిరప నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.



అవనిగడ్డ చేరుకున్న సంకల్పయాత్ర

ప్రజాశక్తి-అవనిగడ్డ: అవనిగడ్డ నియోజకవర్గంలో జనసేన బందరు పార్లమెంట్ అభ్యర్థి వల్లభనేని బాలశౌరి, అవనిగడ్డ జనసేన అభ్యర్థి మండలి బుద్ధప్రసాద్ శ్రీకాకుళంలోని ఆంధ్ర మహావిష్ణువు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం సంకల్పయాత్ర ర్యాలీ నిర్వహించారు. బుధవారం సాయంత్రం నిర్వహించిన ఈ ర్యాలీ పడాలి, చల్లపల్లి, మోపిదేవి మీదిగా అవనిగడ్డ చేరుకుంది. ఈ సందర్భంగా గాంధీ క్షేత్రంలో జరిగిన కార్యక్రమంలో బాలశౌరి మాట్లాడుతూ నియోజకవర్గంలో నిర్వహించిన మూడు పార్టీల ర్యాలీలతో ఫ్యాన్ మూడు రెక్కలు విరిగిపోయాయన్నారు. బందరు పార్లమెంటు నియోజకవర్గంలో కోట్లాది రూపాయలు సిఎస్ఆర్ నిధులు తెచ్చి అభివృద్ధి చేస్తుంటే సహించలేక విమర్శలు చేస్తున్నారన్నారు. తన ప్రత్యేక శ్రద్ధతోనే మచిలీపట్నం పోర్టు నిర్మాణం సాధ్యమైందన్నారు. ఈ సందర్భంగా వైసీపీ నుండి సింహాద్రి పవన్ ఆధ్వర్యంలో వంద కుటుంబాల వారు జనసేనలో చేరారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా అధ్యక్షులు కొనకళ్ల నారాయణరావు, జనసేన జిల్లా అధ్యక్షులు బండ్రెడ్డి రామకృష్ణ, బండే శ్రీనివాసరావు, మత్తి వెంకటేశ్వరరావు, యాసం చిట్టిబాబు, కొల్లూరి వెంకటేశ్వరరావు, మండలి వెంకట్రాం, గుడివాక శేషుబాబు పాల్గొన్నారు.



'ఉపాధి కార్మికులకు సౌకర్యాలు కల్పించాలి'

ప్రజాశక్తి-పమిడిముక్కల: ఉపాధి హామీ కార్మికులకు కనీస సౌకర్యాలు కల్పించాలని సిపిఎం నాయకులు కొల్లి వెంకటరామయ్య డిమాండ్ చేశారు. బుధవారం ఆయన మండలంలోని అయినపూర్లో ఉపాధి కార్మికు సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మద్రివాడ, తాడంకి, కృష్ణాపురం, పమిడిముక్కల గ్రామాల్లో కార్మికులు ఎక్కువ మొత్తంలో వేసవికాలంలో పనులకు హాజరవుతున్నారన్నారు. వేసవి దృష్ట్యా కార్మికలకు మజ్జిగ, షామియానా, తాగునీరు, పనిముట్లు వంటి కనీస సౌకర్యాలు కల్పించాలని, బకాయిలు లేకుండా చూడాలని కోరారు.

మౌలిక సదుపాయాల కల్పనకు కృషి : రాము

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు: గ్రామాల్లో మౌలిక వసతులు కల్పిస్తానని గుడివాడ ఉమ్మడి కూటమి అభ్యర్థి వెనిగండ్ల రాము హామీ ఇచ్చారు. బాబు ష్యూరిటీ భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా బుధవారం కవుతరం గ్రామంలో రాము ప్రచారం జరిగింది. ఇంటింటికి తిరుగుతూ ప్రజల



సమస్యలను అడిగి తెలుసుకుని సూపర్ సిక్స్ మేనిఫెస్టో ను ప్రజలకు వివరించారు. అధికారం రాగానే గ్రామాల్లో మౌలిక సదుపాయాలు తొలుత కల్పిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు, టిడిపి మండల అధ్యక్షులు కొసరాజు బాపయ్య చౌదరి, వల్లభనేని సుబ్బారావు, సుబ్రహ్మణ్యం చౌదరి, ఈడే కృష్ణ, ప్రకాష్, జ్యోతి పాల్గొన్నారు.

పెచ్చులూడుతున్న ఆర్‌టిసి బస్టాండ్

ప్రజాశక్తి - మైలవరం : మైలవరంలోని ఆర్టీసీ బస్టాండ్ శ్లాబు, బస్టాండ్‌కు రక్షణగా ఉన్న గోడల నుండి పెచ్చులూడటంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని ప్రయాణికులు భయాందోళన చెందుతున్నారు. సుమారు ఎకరం స్థలంలో 1985 సంవత్సరంలో శంకుస్థాపన చేసి 87లో ఆర్టీసీ బస్టాండ్‌ను ప్రారంభించారు. ఈ బస్టాండ్ నుండి విజయవాడ, గుంటూరు, భద్రాచలం, కొత్తగూడెం, నూజివీడు, తిరువూరు, మధిర తదితర ప్రాంతాలకు పల్లె వెలుగు, ఎక్స్‌ప్రెస్‌లు, 350, బస్సులు రోజుకు వందల సంఖ్యలో వివిధ ప్రాంతాలకు వెళుతూ ఉంటాయి. మైలవరంతో పాటు చుట్టుపక్కల ప్రాంతాల వారంతా దూర ప్రయాణం చేయదలచినవారు మైలవరంలోని బస్టాండుకు చేరుకొని అక్కడినుండి తమ గమ్యస్థానాలకు వెళ్లే బస్సులో వెళ్తుంటారు. స్థానిక ప్రయాణికులే కాకుండా పాఠశాలలు, కళాశాలకు వెళ్లే విద్యార్థులు కూడా బస్టాండ్‌కు చేరుకుంటారు. బస్సులు వచ్చే సమయానికంటే ముందుగా ప్రయాణికులు వచ్చి బస్టాండ్‌లో కూర్చుంటూ ఉంటారు. బస్టాండ్ నిర్మించి పాతికేళ్లు దాటింది. బస్టాండ్ శిథిలావస్థకు చేరుకుంది. దీంతో శ్లాబు పూర్తిగా ధ్వంసమై ఇనుప చువ్వలు బయటపడ్డాయి. వర్షాకాలంలో శ్లాబ్ నుండి నీరు కారటంతో బస్టాండ్ అంతా కూర్చోవడానికి కూడా వీలు లేకుండా ఉంటుంది. దీంతో ప్రయాణికులు తీవ్ర అసౌకర్యాన్ని గురవుతున్నారు. శ్లాబు పెచ్చులూడి పడటంతో ప్రయాణికులు ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని భయభ్రాంతులకు గురవుతున్నారు.



కొంతమంది రాత్రి వేళల్లో బస్టాండ్‌లోనే నిద్రిస్తూ ఉంటారు. గతంలో పెచ్చులూడి పడటంతో ప్రయాణికులకు స్వల్ప గాయాలయ్యాయని స్థానికులు పేర్కొంటున్నారు. ఇకనైనా ఆర్టీసీ అధికారులు స్పందించి ఆర్టీసీ బస్టాండ్‌కు మరమ్మతులు చేయాలని పలువురు కోరుతున్నారు.



ప్రతి ఒక్కరూ రెండు ఓట్లు వేయాలి

ప్రజాశక్తి - గంపలగూడెం : ప్రతి ఒక్కరు ఎమ్మెల్యే, ఎంపీ, ఓటు వేయాలని ఉమ్మడి కృష్ణాజిల్లా పరిషత్ మాజీ ఛైర్మన్ నల్లగట్ల సుధారాణి కోరారు. బుధవారం ఉదయం మండలంలోని రాజవరం గ్రామంలో వైసిపి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సుధారాణి మాట్లాడుతూ జరగనున్న ఎన్నికల్లో స్వామిదాస్‌కి, ఎంపి కేశినేని నానికి ఫ్యాను గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. మండుటెండను సైతం లెక్కచేయకుండా ఇంటింటా తిరుగుతూ, ప్రచారంలో పాల్గొన్నారు. ఆ గ్రామ సర్పంచ్ చిన్నపాటి నరసింహారావు, పిఎసిఎస్ అధ్యక్షుడు శేషగిరిరావు, ఎంపీటీసీ, కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు తదితరులు పాల్గొన్నారు.



రెడ్డిగూడెంలో ఇఫ్తార్ విందు

ఇఫ్తార్ విందు

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : పవిత్ర రంజాన్ మాసంలో కఠోర ఉపవాస దీక్షలు చేపట్టే ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తోంది. రాష్ట్ర ప్రభుత్వవిప్, శాసనసభ్యులు సామినేని ఉదయభాను అన్నారు. పట్టణంలోని జెఆర్‌సి కాలేజ్ రోడ్డు ఎస్-ఎల్‌ఎస్ కళ్యాణమండపంలో విమలభాను ఫౌండేషన్ ఛైర్మన్ సామినేని విమలభాను ఆధ్వర్యంలో జగ్గయ్యపేట నియోజకవర్గ ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందును మంగళవారం రాత్రి ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర ప్రభుత్వవిప్, శాసనసభ్యులు సామినేని ఉదయభాను, వారి తనయులు యువ నాయకులు సామినేని వెంకటకష్ణ ప్రసాద్ బాబు పాల్గొన్నారు.

గంపలగూడెం : పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా జింకలపాలెంలో వైసిపి మండల నాయకులతో ఇఫ్తార్ ముస్లిం సోదరుల ఆత్మీయ విందు నిర్వహించారు.

రెడ్డిగూడెం : రెడ్డిగూడెం మండల కేంద్రంలో గల మసీదులో వైసీపీ నేతలు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం జరిగిన ఇఫ్తార్ విందు జరిగింది. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యులు పాలంకి విజయ భాస్కర్ రెడ్డి, వైస్ ఎంపీపీ చాట్ల రాబర్ట్, సర్పంచి మల్లాది రాణి, పెద్ద బాబు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బలగాని తిరుపతిరావు, ఉయ్యూరు భరత్ కుమార్ రెడ్డి, శ్రీనివాస రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పేటలో 'భవిష్యత్తుకు గ్యారెంటీ'

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : రాష్ట్ర టిడిపి పిలుపు మేరకు జగ్గయ్యపేట నియోజకవర్గ టిడిపి, బిజెపి, జనసేన పార్టీల ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీరాం రాజగోపాల్ ఆదేశాల మేరకు జగ్గయ్యపేట పట్టణంలో 29వ వార్డు ఎర్ర కాలవకట్ట లాయర్స్ వీధిలో బాబు ష్యూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వార్డు తెలుగుదేశం పార్టీ సభ్యులతో కలిసి కంచేటి గీతారాణి (29వ వార్డు కౌన్సిలర్) కారణం నరసింహారావు, కొల్లి మాస్టర్ స్టాలిన్,సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరిస్తూ సూపర్ సిక్స్ క్యాలెండర్ ను అందజేశారు.



కరపత్రాలు పంచుతున్న దృశ్యం

సరిహద్దు చెక్‌పోస్ట్ పరిశీలన

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: జగయ్యపేట ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో స్టేషన్ స్టేషన్ పరిధిలో గల గరికపాడు, వత్సవాయి చెక్ పోస్టులను, ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో స్టేషన్‌ను జాయింట్ కమిషనర్ టి.నాగలక్ష్మి ఆకస్మిక తనిఖీ చేశారు. బుధవారం చేసిన ఈ తనిఖీల్లో భాగంగా రానున్న ఎన్నికల నేపథ్యంలో తీసుకోవలసిన చర్యలను సూచించారు. సిబ్బంది అందరూ అప్రమత్తంగా ఉండి మద్యం, మాదక ద్రవ్యం రవాణాదారులు, అమ్మకందారులపై నిఘా పెంచాలన్నారు. వాటిని సమర్థవంతంగా అరికట్టాలని సూచించారు. ఎన్నికల కోడ్ వచ్చినప్పటి నుండి ఇప్పటివరకు పట్టుకున్న కేసుల వివరాలను, సీజ్ చేసిన మద్యం వాహనాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ తనిఖీల్లో విజయవాడ స్పెషల్



చెక్‌పోస్ట్ వద్ద పరిశీలిస్తున్న అధికారి

ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో సూపరింటెండెంట్ ఆర్.వి.రామశివ, జగయ్యపేట స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో స్టేషన్ ఇన్‌స్పెక్టర్ ఎస్.మణికంఠ రెడ్డి, గరికపాడు స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో చెక్ పోస్ట్ ఇన్‌స్పెక్టర్ కె.శ్రీధర్, సిబ్బంది పాల్గొన్నారు.

శ్రీరామ్‌కు పరామర్శ

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : టిడిపి అభ్యర్థి శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య)ను గురుదాం వ్యవస్థాపకులు బుధవారం పరామర్శించారు. శ్రీరాం మాతమూర్తి శ్రీరాం సక్కుబాయి మతిచెందిన విషయం తెలిసిందే. గురుదాం వ్యవస్థాపకులు, తాత్వికులు గెంట్యాల వెంకటరమణ - వసంతలక్ష్మి గురు దంపతులు జగ్గయ్యపేట పట్టణంలోని రాజగోపాల్ నివాసానికి విచ్చేశారు. పరామర్శించిన వారిలో హైకోర్టు సీనియర్ న్యాయవాది గెంటేల అశోక చక్రవర్తి, నీలిమ దంపతులు, ప్రముఖులు రేపాల మోహన్‌రావు, నూకల కుమారరాజ, యలమంచిలి రాఘవేంద్ర (రాఘవ) తదితరులు పాల్గొన్నారు.

వైసిపి ప్రభుత్వంతోనే క్రైస్తవులకు భద్రత

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: వైసిపి ప్రభుత్వంతోనే క్రైస్తవులకు భద్రత ఉంటుందని ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను పేర్కొన్నారు. పట్టణంలోని కోదాడ రోడ్డు బి కన్వెన్షన్‌లో జగ్గయ్యపేట నియోజకవర్గ ఐక్య పాస్టర్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో బుధవారం పాస్టర్ల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ప్రభుత్వవిప్, శాసనసభ్యులు సామినేని ఉదయభాను వైసిపి క్రిస్టియన్ మైనార్టీ విభాగం జిల్లా అధ్యక్షులు దయానంద్, రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ పోలే ముత్యం, స్టేట్ సెక్రటరీ భక్త పాల్, రీజనల్ కోఆర్డినేటర్ డేవిడ్ మనోహర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉదయభాను మాట్లాడుతూ రాష్ట్రంలో ఎంతోమంది ముఖ్యమంత్రిగా చేసినప్పటికీ క్రైస్తవ సోదరులకు అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తూ వారికి అండగా నిలిచిన ప్రభుత్వం వైసిపి ప్రభుత్వమేనని అన్నారు. జగ్గయ్యపేట నియోజకవర్గంలో అనేక గ్రామాలలో చర్చిల నిర్మాణానికి తన



మాట్లాడుతున్న సామినేని ఉదయభాను

వంతు కషి చేస్తూ అండగా ఉంటున్నానని అన్నారు. గత ప్రభుత్వానికి నేటి ప్రభుత్వానికి వ్యత్యాసం తెలుసుకోవాలని అలాగే నియోజకవర్గాన్ని అభివద్ధి చేసే సత్తా తమకే ఉందని మాజీ ఎమ్మెల్యే శ్రీరామ్ తాతయ్య హయాంలో జరిగిన అభివద్ధికి ఈ ఐదేళ్ల కాలంలో తాను చేసిన అభివద్ధికి వ్యత్యాసాన్ని క్రైస్తవ సోదరులు తెలుసుకోవాలని అన్నారు.



బాధితురాలికి మెరుగైన వైద్యమందించాలి

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : ఇబ్రహీంపట్నం ఆర్టీసీ డిపోలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌కు గురైన (డ్యూటీ టైంలో) కాంట్రాక్టు వర్కర్ మేరీకీ మెరుగైన వైద్యం అందించాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్‌సిహెచ్.శ్రీనివాస్ కోరారు. విజయవాడ ప్రభుత్వాస్పత్రిలో చికిత్స పొందుతున్న మేరీని శ్రీనివాస్, మండల కార్యదర్శి ఎం.మహేష్ బుధవారం పరామర్శించారు. ఈ సందర్భంగా వారు ఇబ్రహీంపట్నం ఆర్‌టిసి డిపో యాజమాన్యం, కాంట్రాక్టర్ బాధ్యత వహించి మెరుగైన వైద్యం అందించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో కుటుంబ సభ్యులతో ఇబ్రహీంపట్నం ఆర్‌టిసి డిపో ముందు ఆందోళన ఉధతం చేస్తామని హెచ్చరించారు. కొండపల్లి బి కాలనీలో నివసిస్తున్న సాలి మేరీ ఇబ్రహీంపట్నం ఆర్టీసీ డిపోలో స్వీపర్‌గా పనిచేస్తుంది. డ్యూటీలో భాగంగా మంగళవారం ఆఫీసు రూమ్‌లో ఊడుస్తుండగా అక్కడ ఉన్న కరెంటు వైర్లు కాలికి తగిలి ఆమె కింద పడిపోయి ఎడమవైపు తల నుండి భుజం వరకు, ఎడమవైపు డొక్కలో ఎడమ చేయి, ఎడమ కాలు కాలింది. అంతట అక్కడ ఉన్నవారు ఆమె కుటుంబ సభ్యులకు సమాచారం అందజేసి 108 అంబులెన్స్‌లో విజయవాడ గవర్నమెంట్ హాస్పిటల్‌కు తరలించారు. ఎమర్జెన్సీ వార్డులో చికిత్స పొందుతుంది. ఎస్ఐ యు.పాపారావు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఇబ్రహీంపట్నం సిఐ ఎం సత్యనారాయణ తెలిపారు.

తప్పిన ముప్పు

ప్రజాశక్తి - జగ్గయ్యపేట, వత్సవాయి : పోలీసుల అప్రమత్తతతో అగ్నిప్రమాదం తప్పింది. వివరాలు చేస్తే మక్కపేట గ్రామం నుంచి చిలకల్లు గ్రామానికి వెళుతున్న దారిలో రోడ్డుకి అటువైపు ఇటువైపు ఉన్న చెట్లకు వాటిని ఆనుకుని ఉన్న మొక్కజొన్న పంటలకు మంటలు అంటుకున్నాయి. స్థానికుల సమాచారంతో జగ్గయ్యపేట ఫైర్ స్టాఫ్, జగ్గయ్యపేట సిఐ జానకిరామ్, వత్సవాయి ఎస్ఐ బి.అభిమన్యు, చిల్లకల్లు ఎస్ఐ సతీష్ వెంటనే స్పందించి మంటలను మూడు ఫైర్ ఇంజన్ల సహాయంతో అదుపు చేశారు. సదరు రోడ్డుకు ఇరువైపులా ఉన్న చెట్లు చెత్తాచెదారం ఆకుల వల్ల వేసవికాలం కావడంతో మంటలు ఒక దశలో పక్కన ఉన్న, ఇంకా కోత కోయని




మంటలు ఆర్పుతున్న సిబ్బంది

మొక్కజొన్న పంటలకు వ్యాపించే అవకాశం ఉంది. దీంతో స్వయంగా ఫైర్ పోలీసులతో మమేకమై మంటలను అదుపు అదుపు చేశారు. తద్వారా ఎన్నో నెలల రైతుల కష్టాన్ని కాపాడినట్టు అయింది.

వాలంటీర్ల రాజీనామా

ప్రజాశక్తి - విస్సన్నపేట :

విస్సన్నపేట మండలం నరసాపురం గ్రామంలో గల రెండు సచివాలయాల పరిధిలో ఉన్న వాలంటీర్లు ముక్కుమ్మడిగా స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఒ విజయకుమారికి రాజీనామా పత్రాలను అందజేశారు.



రాజీనామా పత్రాలు అందజేస్తున్న వాలంటీర్లు

నిష్పక్షపాతంగా ఎన్నికలు నిర్వహిస్తాం

రాష్ట్ర ఎన్నికల పరిశీలకులు రామ్మోహన్ మిశ్రా



ఎన్నికల విభాగాలను పరిశీలిస్తున్న రామ్మోహన్ మిశ్రా

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా): కృష్ణాజిల్లాలో ఎన్నికలు సజావుగా నిష్పక్షపాతంగా నిర్వహించడమే లక్ష్యమని రాష్ట్ర ఎన్నికల సాధారణ పరిశీలకులు రామ్మోహన్ మిశ్రా పేర్కొన్నారు. బుధవారం ఆయన మచిలీపట్నం నగరంలోని కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన ఎన్నికల విభాగాలను సందర్శించారు. తొలుత జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ, జిల్లా పోలీసు అధికారి అద్నాన్ నయీమ్ అస్మి, సంయుక్త కలెక్టర్ గీతాంజలి శర్మ, డి ఆర్ ఓ కే చంద్రశేఖర రావు రాష్ట్ర ఎన్నికల పరిశీలకులకు మొక్కలను అందజేసి సాధార పూర్వకంగా స్వాగతం పలికారు.అనంతరం రాష్ట్ర పరిశీలకులు కలెక్టర్ చాంబర్లో ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలైన బ్యాలెట్ యూనిట్, కంట్రోల్ యూనిట్, వివి ప్యాట్ ల పనితీరును పరిశీలించారు. అవి ఎలా పనిచేస్తున్నాయో వివరాలు అడిగి తెలుసుకున్నారు. అలాగే డీఈవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంప్లైంట్ మానిటరింగ్ విభాగాన్ని పరిశీలించారు. సి-విజిల్ యాప్ లో ఫిర్యాదు అందిన నూరు నిమిషాల్లో దాన్ని ఎలా పరిష్కరిస్తున్నారో జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ రాష్ట్ర పరిశీలకులకు వివరించారు.తదుపరి అక్కడే ఉన్న 1950 కాల్ సెంటర్, సర్వీస్ పోర్టల్ తదితర విభాగాలను జిల్లా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి రాష్ట్ర పరిశీలకులకు వివరించారు.అనంతరం జిల్లా ఎన్నికల అధికారి మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ కష్ణాజిల్లాలో ఎన్నికలు సజావుగా నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు ఏమేమి చర్యలు తీసుకుంటున్నారో పరిశీలించేందుకు వచ్చారన్నారు. ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు ఎలా పనిచేస్తున్నాయి, వాటి పనితీరు పైన పోలింగ్ నిర్వహించే సిబ్బందికి శిక్షణ ఎలా ఇస్తున్నారు తదితర వివరాలు అడిగి తెలుసుకున్నారన్నారు. పోలింగ్ సమయంలో ఉల్లంఘనలు జరిగితే వెంటనే స్పందించి జిల్లా యంత్రాంగం ఏ మేరకు సిద్ధంగా ఉందో అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కంప్లైంట్ మానిటరింగ్ విభాగం నోడల్ అధికారి జే. జ్యోతి తదితర అధికారులు పాల్గొన్నారు.

స్ట్రాంగ్‌రూములకు పటిష్ట భద్రత : కలెక్టర్

ప్రజాశక్తి-గుడివాడ : 2024 సాధారణ ఎన్నికలకు సంబంధించిన నియోజకవర్గాల్లో స్ట్రాంగ్ రూముల వద్ద పటిష్టవంతమైన, కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ డి.కె బాలాజీ రిటర్నింగ్ అధికారులను ఆదేశించారు. బుధవారం పెనమలూరు, పామర్రు, గుడివాడ నియోజకవర్గాలకు సంబంధించి ఎన్నికల నిర్వహణకు



ఏర్పాటు చేస్తున్న స్ట్రాంగ్ రూములు జిల్లా కలెక్టర్ పరిశీలించారు. గుడివాడలలోని మార్కెట్ యార్డులలో ఏర్పాటు చేస్తున్న స్ట్రాంగ్ రూములను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్లమెంటు, అసెంబ్లీ నియోజకవర్గాలకు వేరు, వేరు స్ట్రాంగ్ రూములు ఏర్పాటుతోపాటు స్ట్రాంగ్ రూముల వద్ద పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేయాలన్నారు. నిబంధనల మేరకు స్ట్రాంగ్ రూముల వద్ద ఎంట్రీ, భద్రత సిబ్బంది కనపడే విధంగా సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. ఎన్నికల ప్రక్రియ ముగిసే వరకు సిసి ఫుటేజ్ సేవ్ చేసి భద్రపరచాలని, అందుకు అనుగుణమైన సామర్థ్యంతో కూడిన సీసీ కెమెరాలు, డ్రైవ్‌లు ఏర్పాటు చేయాలని సూచించారు. స్ట్రాంగ్ రూముల వెంటిలేషన్, కిటికీలు, డోర్లు పటిష్టమైన మెటీరియల్‌తో క్లోజ్ చేయాలని సూచించారు. పోలింగ్ సందర్భంగా పోలింగ్ సిబ్బందికి మెటీరియల్ పంపిణీ కోసం రిసెప్షన్ ఏర్పాటు చేసే ప్రదేశాలు కలెక్టర్ పరిశీలించి పలు సూచనలు చేశారు. ఈ కార్యకమంలో గుడివాడ రిటర్నింగ్ అధికారి, ఆర్డీవో పి. పద్మావతి, డియస్‌పి శ్రీకాంత్, అధికారులు పాల్గొన్నారు.

'సూపర్ సిక్స్' కరపత్రాల పంపిణీ

ప్రజాశక్తి-గుడివాడ రూరల్: గుడివాడ మండలంలో ఉమ్మడి కూటమి టిడిపి అభ్యర్థి వెనిగండ్ల రాము కాశిపూడి, సీపూడి గ్రామాలలో పర్యటించారు. తొలుత సీపూడి గ్రామంలో గంగానమ్మవారి దేవస్థానం వద్ద రాముకు గ్రామస్థులు గజమాలతో ఘన స్వాగతం పలికారు. గ్రామంలోని ఇంటింటికి తిరుగుతూ అందరినీ అప్యాయంగా పలకరిస్తూ సూపర్ సిక్స్ మ్యానిఫేస్టో వివరిస్తూ ఓట్లు అభ్యర్థించారు. తాగునీటికి ప్రజలు పడుతున్న కష్టాలు



చూస్తుంటే కడుపు తరుక్కుపోతుందని ప్రభుత్వ యంత్రాంగం బాధ్యతతో వ్యవహరించి వేసవిలో తాగునీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. ఒక్క నెల రోజులు ఓపిక పడితే తాను గుడివాడ నియోజక వర్గాన్ని పూర్తి స్థాయిలో అభివృద్ధి దిశలో పయనించేలా పని చేస్తానని హామి ఇచ్చారు. భావి తరలా భవిష్యత్తుకు అందరూ సైకిల్ గుర్తుకు ఓట్లు వెయ్యాలని ఎంపీ అభ్యర్థి వల్లభనేని బాలశౌరి గుర్తైన గ్లాసు గుర్తుకు ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు, జనసేన నేత బూరగడ్డ శ్రీకాంత్, మండలాధ్యక్షుడు వాసే మురళి, తెదేపా నాయకులు కొడాలి రామరాజు, గొరిపర్తి సుబ్బారావు, నీలపాల శేషుబాబు, నీలపాల పులిరాజు, గొరిపర్తి నాగేశ్వరరావు, గొరిపర్తి వసంతరావు, కర్రె వెంకటగిరి,తదితరులు పాల్గొన్నారు.



మొక్కజొన్న కొనాలని వినతి

ప్రజాశక్తి-తోట్లవల్లూరు: మండలంలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసి దళారుల బారి నుండి రైతులను ఆదుకోవాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు సేలం ప్రకాష్‌రావు బుధవారం తాసిల్దార్ కుసుమ కుమారికి వినతి పత్రం అందించారు. మండలంలో మొక్కజొన్న దాదాపు 3,500 ఎకరాల్లో రైతులు సాగు చేశారని, రైతులుకి ప్రభుత్వం వారు కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని, కొనుగోలు కేంద్రం లేకపోతే వ్యాపారస్తులు రైతులకి కనీస మద్దతు ధర కూడా ఇవ్వకుండా దోపిడీ చేస్తున్నారని, దీనివల్ల చాలామంది రైతులు దెబ్బతినే పరిస్థితి ఉందని అందువల్ల మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సోరగుడి నాగేశ్వరరావు, కోటయ్య, వీరంకి రామకృష్ణ, డొక్కు బాబురావు తదితరులు పాల్గొన్నారు.

తరగతులు నిర్వహిస్తున్న కళాశాలలపై చర్యలు

ఎస్ఎఫ్ఐ డిమాండ్

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)

సెలవుల్లో ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్న ప్రైవేట్ అండ్ కార్పొరేట్ కళాశాలలపై వెంటనే చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ కృష్ణాజిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సమరం, కీర్తి డిమాండ్ చేశారు. సెలవులను పట్టించుకోకుండా జిల్లాలో ఫస్ట్ ఇయర్ వాళ్ళకి సెకండ్ ఇయర్ సిలబస్ మొదలుపెట్టడం జరిగిందని నిబందలకు విరుద్ధంగా క్లాసులు బోధిస్తున్నా ఇంటర్ బోర్డ్ అధికారి స్పందించిన దాఖలు లేవన్నారు. ఉయ్యూరు, మచిలీపట్నం, గుడివాడ, విద్యా కేంద్రాలకు ఉన్న ఈ మండలాల్లో చైతన్య, నారాయణ ,విశ్వశాంతి, మొదలగు కాలేజీల్లో ఫస్ట్ ఇయర్ పిల్లలకి సెకండియర్ సిలబస్ మొదలు పెట్టడం జరుగుతుందని, అయిన విద్యాశాఖ అధికారులు స్పందించిన దాఖలు కూడా లేవన్నారు. ఎంసెట్ కోచింగ్ పేరుతో ఉదయం నుండి సాయంత్రం ఆరు వరకు కళాశాల నిర్వహించటం జరుగుతుందన్నారు. ఇప్పటికైనా విద్యాశాఖ అధికారులు స్పందించి ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్న కళాశాలపై చర్యలు తీసుకోవాలి వాటిగుర్తింపు రద్దు చేయాలని, కష్ణాజిల్లా ఆర్ ఐ ఒ పై చర్యలు తీసుకోవాలని లేని భారత విద్యార్థి ప్రదర్శన ఎస్ఎఫ్ఐ గా డిమాండ్ చేస్తున్నాం లేనిపక్షంలో ఆ కళాశాల వద్ద ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.

గుడివాడ: కష్ణాజిల్లా వ్యాప్తంగా ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్న ప్రైవేట్ అండ్ కార్పొరేట్ జూనియర్ కళాశాలపై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎస్ సమరం డిమాండ్ చేశారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ కష్ణా జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రైవేట్ అండ్ కార్పొరేట్ కళాశాలలో సెలవులు అని చూడకుండా ప్రత్యేక తరగతులు పేరుతో ఫస్ట్ ఇయర్ వాళ్ళకి సెకండ్ ఇయర్ సిలబస్ మొదలుపెట్టడం జరిగిందన్నారు. ఇంత జరుగుతున్న ఇంటర్ బోర్డ్ అధికారి ఆర్ఐఓ స్పందించిన దాఖలు లేవన్నారు. ఉయ్యూరు, మచిలీపట్నం, గుడివాడ విద్యా కేంద్రాలకు ఉన్న ఈ మండలాల్లో చైతన్య, నారాయణ, విశ్వశాంతి మొదలగు కళాశాలల్లో ఫస్ట్ ఇయర్ పిల్లలకి సెకండియర్ సిలబస్ మొదలు పెట్టడం జరుగుతుంది. విద్యాశాఖ అధికారులు స్పందించిన దాఖలాలు కూడా లేవని, ఎంసెట్ కోచింగ్ పేరుతో ఉదయం నుండి సాయంత్రం ఆరు వరకు కళాశాలలు నిర్వహించటం జరుగుతుందన్నారు. కానీ మన కష్ణాజిల్లా ఆర్ఐఓ మాత్రం స్పందించడం లేదని ఇప్పటికైనా విద్యాశాఖ అధికారులు స్పందించి ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్న కళాశాలపై చర్యలు తీసుకోవాలన్నారు. అంతే కాకుండా వాటి గుర్తింపు రద్దు చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.



'సమస్యల పరిష్కారానికి ఐక్యంగా ఉండాలి'

ప్రజాశక్తి-చల్లపల్లి: వివిధ శాఖల్లో పని చేస్తున్న ప్రభుత్వ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం ఐక్యమత్యంగా ఉండాలని ఆంధ్రప్రదేశ్ గ్రామ వార్డు సచివాలయుల ప్రభుత్వ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు జి.గోపిచంద్ సూచించారు. స్థానిక చంద్ర రాజేశ్వరరావు వికాస కేంద్రంలో బుధవారం ఆయన అధ్యక్షతన జరిగిన మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉద్యోగస్తులు అందరూ సమైక్యంగా పోరాటం చేసి మన హక్కులను కాపాడుకోవాలని అన్నారు. అనంతరం సంఘ నాయకులు కె.కిరణ్ కుమార్, వేమూరి లావణ్య ఆధ్వర్యంలో చల్లపల్లి మండల కమిటీని ప్రకటించారు సంఘంమండల అధ్యక్షులుగా వి. సురేష్ బాబు, ప్రధాన కార్యదర్శి గా పి.సతీష్, ఉపాధ్యక్షులుగా జి.నరేష్, కోశాధికారిగా ఎం. సాంబశివరావు, ఆర్గనైజింగ్ సెక్రటరీ గా కె.వినోద్ కుమార్, జాయింట్ సెక్రటరీలుగా ఉదయ భాస్కర్, బి.లక్ష్మి,అసోసియేట్ ప్రెసిడెంట్‌గా జి.దివ్య సాయి,కార్య నిర్వాహక సభ్యుల్యగా పి. శ్రీనివాసరావు కమిటీ సభ్యులుగా ఎం.సుబ్బారావు, బి.రాజలక్ష్మి . కార్తీక్ సిహెచ్.సుజిని , బి.తేజ లక్ష్మి, కె. రవి అంకినీడు ప్రసాద్ లతో కూడిన 18 మంది సభ్యులతో మండల కమిటీనీ నియమించడం జరిగింది. నియామకపత్రాలను జి.గోపీచంద్ అందజేశారు. కార్యక్రమంలో సంఘం జిల్లా అసోసియేట్ ప్రెసిడెంట్ మోహన్‌కృష్ణ, ట్రెజరర్ నవీన్, ఆర్గనైజింగ్ సెక్రటరీ శ్రవణకుమార్ పాల్గొన్నారు.

ఇఫ్తార్ విందు

ప్రజాశక్తి-చల్లపల్లి: ముస్లింల ఉపవాస దీక్షలు ఆదర్శనీయమని అవనిగడ్డ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు అన్నారు. బుధవారం సాయంత్రం చల్లపల్లి మహమ్మదీయ మస్జీదులో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో సింహాద్రి రమేష్ బాబు, వైసీపీ మచిలీపట్టణం పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ సింహాద్రి చంద్రశేఖరరావు తనయుడు రామ్ చరణ్ ఇఫ్తార్ విందు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు, ముస్లిం పెద్దలు పాల్గొన్నారు.

ప్రత్యేక ప్రార్థనలు

ప్రజాశక్తి-కంకిపాడు: పెనమలూరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వెలిసెల సుబ్రహ్మణ్యం బుధవారం ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నార. ఇంటర్నేషనల్ మినిస్ట్రీస్ ఫౌండర్ ప్రెసిడెంట్ డాక్టర్ కోండ్రు సుధీర్ కుమార్, యెహోవా రఫా మినిస్ట్రీస్ వ్యవస్థాపకులు రెవరెండ్ బత్తుల బాలస్వామి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ



సందర్భంగా సుబ్రహ్మణ్యంను డాక్టర్ సుధీర్ కుమార్ శాలువాతో సత్కరించారు.

వంతెన నిర్మాణానికి కృషి : జ్ఞానేశ్వరి

ప్రజాశక్తి-గన్నవరం: రామరపాడు గ్రామంలోని ఏలూరు కాలువపై వంతెన నిర్మించి ప్రజల రహదారి కష్టాలు తీరుస్తామని గన్నవరం నియోజకవర్గ టిడిపి, జనసేన, బిజెపి కూటమి అభ్యర్థి యార్లగడ్డ వెంకట్రావు సతీమణి జ్ఞానేశ్వరి హామీ ఇచ్చారు. బుధవారం సాయంత్రం ఆమె టిడిపి, బిజెపి, జనసేన నాయకులతో కలిసి రామవరప్పాడు గ్రామంలో గడపగడపకు ప్రజాగళం కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలోని వీధుల్లో ఇంటింటికి తిరుగుతూ ప్రస్తుత ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు తెలియచేస్తూ టిడిపి ప్రభుత్వం వచ్చిన తర్వాత చేపట్టబోయే సంక్షేమ అభివృద్ధి పథకాలను ప్రజలకు వివరించారు.

నేడు శ్యామశాస్త్రి జయంత్యోత్సవం

ప్రజాశక్తి-గుడివాడ : శ్రీత్యాగబ్రహ్మ వైభవ ప్రకాశసభ సంయుక్త ఆధ్వర్యంలో సంగీత త్రిమూర్తులలో ఒకరైన శ్రీ శ్యామశాస్త్రి 262వ జయంతి ఉత్సవము జరుపుతున్నట్లు కార్యక్రమ నిర్వాహకులు కావూరి శారద బుధవారం ఒకప్రకటనలో తెలిపారు. ఈ నెల 11వ తేదీ సాయంత్ర 6 గంటలకు ఉపద్రష్ట వారి సత్రంలో ప్రముఖ ప్రఖ్యాత హరికథకులు, ముప్పవరపు సింహాచల శాస్త్రిచే 'శ్రీకామాక్షి వైభవం' హరికథా గానం ఉంటుందని, ఈ కార్యక్రమాలను జయప్రదం చేయాలని కోరారు.

అవినీతిని నిరూపిస్తే శాశ్వతంగా రాజకీయాలకు దూరం : సామినేని


మాట్లాడుతున్న సామినేని

ప్రజాశకి - జగ్గయ్యపేట : తనపై చేసిన ఆరోపణలు ఆధారాలతో నిరూపిస్తే శాశ్వతంగా రాజకీయాల నుండి తప్పుకుంటానని రాష్ట్ర ప్రభుత్వ విప్, స్థానిక శాసనసభ్యులు సామినేని ఉదయభాను అన్నారు. తనపై చేసిన ఆరోపణలకు బహిరంగ చర్చకు తాను సిద్ధమన్నారు. ఓ పత్రికలో తనపై వచ్చిన తప్పుడు కథనంపై బుధవారం ఆయన పట్టణంలోని వైసిపి కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. ఈసందర్భంగా ఉదయభాను మాట్లాడుతూ తనపై 2014, 2019 ఎన్నికల సమయంలో ఎల్లో మీడియా అసత్యాలతో కథనాలు రాసిందన్నారు. ఇప్పుడు కూడా అలానే రాస్తోందన్నారు. గత ఐదేళ్లలో తాను అక్రమాలకు పాల్పడితే ఆ సమయంలో కథనాలు రాయకుండా ఎన్నికల సమయంలో మాత్రమే తనపై తప్పుడు ఆరోపణలతో కథనాలు రాస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. తనను ఎన్నికల్లో దెబ్బతీసేందుకే ఎల్లో మీడియా ప్రయత్నిస్తోందని విమర్శించారు. తాను నిజంగా తప్పులు చేస్తే నిష్పక్షపాతంగా కథనాలు రాయొచ్చని, కానీ ప్రత్యేకించి ఎన్నికల సమయంలో తనను దెబ్బతీసేందుకు కథనాలు రాస్తూ రాద్ధాంతం చేయడం సరికాదన్నారు. ఓ పత్రిక రెండు నెలల క్రితం తనపై తప్పుడు ఆరోపణలతో కథనం రాసిందని, దానికి తాను కౌంటర్ ఇస్తే ఇంతవరకు ప్రచురించకపోవడం దారుణమని పేర్కొన్నారు. రాష్ట్రాన్ని అభివద్ధి చేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్ రెడ్డిని, వైసిపి ఎంఎల్ఎలను లక్ష్యంగా చేసుకుని కొన్ని పత్రికలు కథనాలు రాస్తున్నాయని విమర్శించారు. కానీ మద్యం, బియ్యం, గుట్కా, గంజాయి, మట్టి మాఫియా అంటూ తనపై కథనాలు రాసిన ఆయా పత్రికలకు కోర్టు నోటీసులు ఇవ్వనున్నట్లు తెలిపారు. ప్రజా సంక్షేమాన్ని కోరుకునే తనపైన, తన కుమారుడు, తన సతీమణి, తన వియ్యంకుడిపైనా ఆరోపణలు చేస్తూ అవినీతిని అంటగట్టడం మానుకోవాలన్నారు. ద మ్మూ, ధైర్యం ఉంటే మరో రెండు రోజుల్లో చర్చకు రావాలని ఆయన సవాల్ విసిరారు.

టాటా టీ ఆధ్వర్యంలో పోటీలు

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : టాటా టీ చక్రగోల్డ్ ఆధ్వర్యంలో సువర్ణ అవకాశం పేరుతో నిర్వహిస్తున్న పోటీలకు విశేష స్పందన లభిస్తుందని సంస్థ రీజనల్ ఇన్‌ఛార్జి ఎస్.కుమార్ తెలిపారు. నగరంలోని ఓహోటల్‌లో టాటా టీ ఆధ్వర్యంలో రుచుల వేడుక పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీ రుచులను ఆస్వాదించేందుకు పోటీలను నిర్వహిస్తున్నామని ఇందులో పెద్ద సంఖ్యలో స్థానికులు, మహిళలు పాల్గొంటున్నారని తెలిపారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలలో తాము నిర్వహించే పోటీలలో ప్రతిభ కలవారిని ఎంపికచేసిన వారికి ప్రత్యేకంగా బహుమతులను అందించనున్నట్లు తెలిపారు. గ్రాండ్ ఫైనల్ పోటీలలో విజేతలకు ప్రముఖ నటి రష్మిత చేతుల మీదుగా బహుమతులను అందచేస్తామన్నారు.

నిత్యాన్నదానానికి విరాళం



ప్రజాశక్తి - పెనుగంచిప్రోలు : స్థానిక తిరుపతమ్మ ఆలయంలో జరుగుతున్న నిత్యాన్నదాన పథకానికి విజయవాడ పట్టణానికి చెందిన కేతినేని వెంకటరత్నం, శేషమ్మ దంపతుల జ్ఞాపకార్థం వారి కుమారులు కేతినేని రత్నకరరావు, లక్ష్మి శమంతకమణి దంపతులు బుధవారం ఆలయ కార్యనిర్వహణాధికారి డిప్యూటీ కలెక్టర్ కె.రమేష్ నాయుడుకు రూ.10లక్షలు విరాళాన్ని అందజేశారు. అనంతరం దాతలకు అర్చకులు, వేద పండితులలచే అమ్మవారి శేష వస్త్రం వేద మంత్రాలతో ఆశీర్వచనం తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

వాలంటీర్ల ఉద్యోగ భద్రత, వేతనాల పెంపుపై పోరాటం

సిపిఎం సెంట్రల్ అభ్యర్థి సిహెచ్.బాబూరావు


ప్రచారంలో బాబూరావు

ప్రజాశక్తి - సింగ్‌నగర్ : 64వ డివిజన్ నేతాజీ సుభాష్ చంద్రబోస్ నగర్‌లో కండ్రిక కాలనీలో సిపిఎం సెంట్రల్ అభ్యర్థి సిహెచ్.బాబూరావు పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాలంటీర్లకు రూ.10 వేలు వేతనం పెంచుతానని చంద్రబాబు ప్రకటించడం మోసపూరితమన్నారు. వాలంటీర్లు తన సొంత మనుషులని, వారిని ఆదుకుంటామని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చేసే ప్రకటనలు కపటప్రేమ మాత్రమే అన్నారు. వాలంటీర్లను వినియోగించుకుని రాజకీయంగా లబ్ధి పొందాలని జగన్మోహన్ రెడ్డి ప్రయత్నిస్తున్నారు. ప్రభుత్వం చేతిలో పావులుగా వారిని వాడుకుంటున్నారని విమర్శించారు. ఓట్ల కోసం వాలంటీర్ వ్యవస్థను దుర్వినియోగం చేస్తున్నారన్నారు. వాలంటీర్లను భ్రమల్లో పెట్టడానికి వేతనం రెట్టింపు చేస్తానని చంద్రబాబు ప్రకటించారు. గతంలో తెలుగుదేశం అధికార దుర్వినియోగానికి పాల్పడిందన్నారు. నేడు వైసిపి వాలంటీర్ వ్యవస్థను, ఇతర వ్యవస్థలను తమ చెప్పు చేతల్లో పెట్టుకుంటున్నారు. కేంద్రంలోని బిజెపి.. సిబిఐ, ఇ.డి, ఇన్కమ్ టాక్స్ తదితర శాఖలను ప్రతిపక్షాలను అణచి వేయటానికి, బెదిరించడానికి వినియోగించుకుంటున్నారు. ఈ తరుణంలో వాలంటీర్లు వైసిపి, తెలుగుదేశం, బిజెపి భ్రమల్లో పడొద్దు. వారి కపటనాటకాలను గమనించండి. వైసీపీకి జగన్ మోహన్ రెడ్డికి అభిమానం ఉంటే వేతనాలు ఎందుకు పెంచలేదు? ఎందుకు ఉద్యోగ భద్రత కల్పించలేదు? వేతనాలు పెంచాలని ఆందోళన చేస్తే ఎందుకు అరెస్టులు చేశారు. అంగన్వాడీలు సమ్మె చేస్తే లక్ష మందికి పైగా ఉద్యోగాల నుంచి వైసిపి ప్రభుత్వం తొలగించిందని, ఎస్మా చట్టాన్ని ప్రయోగించిందని గుర్తు చేశారు. మున్సిపల్ కార్మికులను అణచివేసిందన్నారు. తెలుగుదేశం, వైసీపీలు అధికారంలోకి రాగానే కాంట్రాక్టు ఉద్యోగాలు పర్మినెంట్ చేస్తామని మాట ఇచ్చి నమ్మకద్రోహం చేశారు. ఇటువంటి పార్టీలు వాలంటీర్లకు, ఇతర చిరు ఉద్యోగులకు మేలు చేస్తామని ఎన్నికల ముందు ప్రకటించడం మోసపూరితమే. గతంలో తెలుగుదేశం, నేడు వైసిపి ఐదేళ్ల అధికారంలో ఉండగా ఎందుకు చిరు ఉద్యోగులకు మేలు చేయలేదు? వాలంటీర్లు, చిరు ఉద్యోగులు, కాంట్రాక్ట్ కార్మికులకు అండగా నిలిచేది కమ్యూనిస్టులు, సిపిఎం మాత్రమే. వాలంటీర్లు సంఘటితం కావాలని పిలుపునిచ్చారు. సంఘాల ద్వారా పోరాడండి. ప్రభుత్వాల చేతిలో పావులుగా మారకండి. మీ పోరాటాలకు సిపిఎం అండగా నిలుస్తుందని భరోసా ఇచ్చారు. కార్మిక సంఘాల ఆధ్వర్యంలో అంగన్వాడీలు, మున్సిపల్, ఆశా తదితర కార్మికుల పోరాటాలకు సిపిఎం అండగా నిలిచిందని గుర్తు చేశారు. కార్మికులకు అండగా ఉండే సిపిఎంను విజయవాడ సెంట్రల్ లోగెలిపించాలని ఆయన కోరారు.

ప్రజల ఆరోగ్య రక్షణ ప్రభుత్వాల బాధ్యత



మాట్లాడుతున్న డాక్టర్ గురుప్రసాద్

ప్రజాశక్తి - హెల్త్ యూనివర్శిటీ : ప్రజల ఆరోగ్య రక్షణ ప్రభుత్వాల బాధ్యత అని, బాధ్యతతో పాటు, ఆహారం, అలవాట్లు, వ్యాయామం, నిద్ర విషయంలో ప్రజలు కూడా శ్రద్ధ వహించాలని అపుడే వ్యక్తి ఆరోగ్యం చక్కగా ఉంటుందని ప్రముఖ ఫిజీషియన్ డాక్టర్ పి.గురుప్రసాద్ అన్నారు. బెంజిసర్కిల్ వద్ద గల వాసవ్య నర్సింగ్ హెూమ్‌లో 'నా ఆరోగ్యం - నా హక్కు' అనే అంశంపై బుధవారం డాక్టర్ సమరం అధ్యక్షతన ఆరోగ్య సదస్సు జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పాల్గొన్న డాక్టర్ గురు ప్రసాద్ మాట్లాడుతూ ప్రభుత్వాలు వ్యాధి నిరోధక టీకాలు, అంటు వ్యాధులు, పరిసరాల పరిశుభ్రత, ఆరోగ్య విద్య గురించి అన్ని స్థాయిల్లోనూ బాధ్యత వహించాలన్నారు. ప్రజలకు కావాల్సిన అత్యవసర మందులు, వ్యాధులకి సంబంధించిన పరీక్షలు, చికిత్సలు ప్రతి ఒక్కరికీ అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. వాయు కాలుష్యం, నీటి కాలుష్యం, ఆహార పదార్థాల కల్తీ గురించి శ్రద్ధ వహించాలన్నారు. ధూమపానం, మద్యపానం, మాదక ద్రవ్యాల వినియోగం, వాటి వల్ల కలిగే నష్టాలను ప్రజలకు తెలియచేయడమే కాకుండా వాటి నిషేదానికి కృషి చేయాలన్నారు. ముఖ్యంగా ప్రజల ఆరోగ్య రక్షణ ప్రభుత్వంబాధ్యత అన్నారు. ఆ బాధ్యతను విస్మరిస్తే జాతి ఆరోగ్యం దెబ్బతింటుందని అన్నారు. ఈకార్యక్రమంలో డాక్టర్ మారు పాల్గొన్నారు.

బూడిదపై ఎన్‌టిటిపిఎస్ సిఇకి వినతి


మాట్లాడుతున్న దేవినేని ఉమా

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : బూడిదను అక్రమ రవాణా చేస్తూ వైసీపీ నేతలు ఇబ్రహీంపట్నంను బూడిద పట్నంగా మార్చారని ఇబ్రహీంపట్నం టిడిపి నేతలు ఆరోపించారు. ఎన్నికల కోడ్ వచ్చిన డాక్టర్ ఎన్‌టిటిపిఎస్ బూడిద చెరువులో అక్రమ జెసిబీలు పెట్టి లోడింగ్‌కు డబ్బులు వసూలు చేస్తున్నారని చెప్పారు. దీనిపై ఎన్టీటిపిఎస్ చీఫ్ ఇంజనీర్‌కు వినతిపత్రం సమర్పించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ ఉచితంగా ఇవ్వాల్సిన బూడిదను వైసిపి నాయకులు మాఫియాగా మార్చారని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. లోడింగ్ పాయింట్ వద్ద అక్రమంగా జెసిబిలు ఏర్పాటు చేసి లోడింగ్‌కు ఒక్కో లారీ నుండి సుమారు రూ.2,500 నుండి 3000 వరకు వసూలు చేస్తున్నారని అన్నారు. దీంతో స్థానిక భారీ ఓనర్లు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. గతంలో వివిధ పేర్లతో అనుమతులు తీసుకున్నప్పటికీ ప్రస్తుతం ఎన్నికల కోడ్ సమయంలో కూడా నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిం చడం దారుణ మన్నారు. స్థానిక మంత్రి, కొందరు వైసిపి నేతల కనుసన్నల్లో బూడిద మాఫియా తీవ్రస్థాయికి చేరిం దన్నారు. అక్రమ బూడిద రవాణాతో స్థానిక గ్రామాలను కాలుష్యపూరితం చేస్తున్నారని, పచ్చని గ్రామాలను బూడిద గ్రామాలుగా మారుస్తున్నారని మండిపడ్డారు. ఈ విషయమై ఎన్నికల కమిషన్‌కు కూడా ఫిర్యాదు చేసినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నేతలు జంపాల సీతారామయ్య, మున్సిపాలిటీ టిడిపి చైర్మన్ అభ్యర్థి చెన్నుబోయిన చిట్టిబాబు, గోపాల్ రావు, స్థానిక లారీ యూనియన్ నాయకులు వెంకట్రావుపాల్గొన్నారు.

ఎన్‌ఎస్‌ఇ ఆధ్వర్యంలో వర్క్‌షాప్

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : నేషనల్ స్టాక్ ఎక్స్చేంజ్ ఆఫ్ ఇండియా (ఎన్ఎస్ఈ) ఆధ్వర్యంలో వివిధ రంగాల్లో అభివృద్ధిపై ప్రత్యేకంగా వర్క్‌షాపును నిర్వహించినట్లు నిర్వాహకులు కె.ఎస్.ఆర్ రావు ఒక ప్రకటనలో తెలిపారు. భారతీయ పరిశ్రమలోని వివిధ అంశాల ప్రాధాన్యతపై ప్రతి ఒక్కరికీ అవగాహన కల్పించాలనే ఉద్దేశంతోనే ఈ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. తాము నిర్వహించిన వర్క్‌షాపులో డీప్ డైవ్ ఇన్ గ్రీన్, సోషల్ అండ్ సస్టెయినబిలిటీ, బాండ్ల జారీ ప్రక్రియలపై వర్క్‌షాపు నిర్వహించి అవగాహన కల్పించినట్లు తెలిపారు. రానున్న కాలంలో మరిన్ని కార్యక్రమాలపై అవగాహన కల్పించడమే తమ సంస్థ ప్రధాన ఉద్దేశమని తెలిపారు.

వ్యక్తికి గాయాలు

ప్రజాశక్తి - వీరులపాడు : స్వస్తిక్ రేకులు తయారీ ఫ్యాక్టరీలో వ్యక్తికి గాయాలైన ఘటన బుధవారం చోటుచేసుకుంది. జుజ్జూరు కేంద్ర పరిధిలోని నరసరావుపాలెం గ్రామంలో స్వస్తిక్ రేకులు తయారీ ఫ్యాక్టరీలో సుమారు 400 మంది రెగ్యులర్ కార్మికులు, కాంట్రాక్టు కార్మికులు పనిచేస్తున్నారు. మునపదాన్ అనే వ్యక్తికి డ్యూటీలో ఉండగా ప్రమాదం జరగడంతో ఫ్యాక్టరీ నిబంధన మేరకు ఇఎస్ఐ ఆసుపత్రిలో చేర్చారు. నరసరావుపాలెం స్వస్తిక్ యాజమాన్యం ఇఎస్ఐ ఆసుపత్రి నుండి ప్రైవేట్ ఆస్పత్రికి చికిత్స కోసం తరలించారు.

ఐఎన్‌టిఎస్‌ఒలో శ్రీ చైతన్య ప్రభంజనం



ప్రశంసా పత్రం అందుకుంటున్న విద్యార్థిని

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : జాతీయస్థాయిలో రెండు లెవెల్స్‌లో వివిధ సబ్జెక్టుల్లో నిర్వహించే ఇండియన్ నేషనల్ టాలెంట్ సెర్చ్ ఒలింపియాడ్ పరీక్షలలో విజయవాడ జోన్ శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులు మెరుగైన ప్రతిభ ప్రదర్శించి అత్యధికంగా గ్రాండ్ ప్రైజెస్ పొందారని విజయవాడ జోన్ ఈజిఎం మద్దినేని మురళీకృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా మొగల్రాజపురం శ్రీ చైతన్య పాఠశాలలో బుధవారం ఏర్పాటు చేసిన అభినందన సభకు భరత్ గుప్తా ఐఎఎస్, సిహెచ్.శ్రీనివాస బాబు ప్రిన్సిపల్ సివిల్ జడ్జ్ జూనియర్ డివిజన్ గన్నవరం చేతుల మీదగా గ్రాండ్ ప్రైజులు (లాప్ టాప్స్)12, ఫస్ట్ ప్రైజులు (టాబ్స్) 37, 12042 మంది గోల్డ్ మెడల్స్, సర్టిఫికెట్స్, వివిధ రకాల బహుమతులు గెలుచుకున్న విద్యార్థులకు అందజేసి విద్యార్థులను, తల్లిదండ్రులను అభినందించారు. ఈ సందర్భంగా భరత్ గుప్తా మాట్లాడుతూ విద్యార్థుల్లో నిద్రాణంగా ఉన్న ప్రతిభను వెలికితీసి వారిని చదువుతో పాటు పలు పోటీ పరీక్షలకు తయారుచేసి వారి ఉజ్వల భవితను తీర్చిదిద్దుతున్న శ్రీ చైతన్య యాజమాన్యాన్ని అభినందించారు. సిహెచ్.శ్రీనివాస్ బాబు మాట్లాడుతూ ఇటువంటి అద్భుతమైన ఫలితాలు సాధించడంలో శ్రీ చైతన్యకు మించిన సంస్థ లేదని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా శ్రీ చైతన్య పాఠశాల కోఆర్డినేటర్ బి.సతీష్, ఆర్ఐలు రావి పద్మ, రామారావు, రాజేష్ బాబు, విజయవాడ జోన్ కోఆర్డినేటర్స్, ప్రిన్సిపల్స్, డీన్స్, ఉపాధ్యాయులు పాల్గొని విజయవంతం చేశారు.